ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375 ఉదయం ★★ Telephone: 1347

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 5 :: సంచిక 280 | విజయవాడ, ఏప్రిల్ 14, 1965 బుధవారం | 6 పేజీలు :: 8 పైసలు

చందాధరలు

	పోస్టు ద్వారా	పోస్టు లేకుండా
	రు. న. పై.	రు. న. పై.
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

మేనేజింగ్ డైరెక్టర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ప్రెస్ బ్లాకులు
అపిటోన్, లైన్ బ్లాకులు
సకాలంలో చేసియివ్వగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

"సరిహద్దులో ప్రజలు, సైనికులు సాహసోపేతులైవున్నారు"

రాజస్థాన్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా ఉద్ఘాటన



చేనేత సప్తాహం సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న విజయవాడ సభలో మాట్లాడుతున్నప్పటి ఫొటో

పాకిస్తాన్ దుశ్చర్యలను ప్రతిఘటించడానికి తగు చర్యలు గైకొన్నట్టు స్పష్టీకరణ

జైపూర్, ఏప్రిల్ 13—

రాజస్థాన్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాలలోని ప్రజలు, సైనికులు సాహసోపేతులై, స్థిరచిత్తులై వున్నారని నేడు ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా రాష్ట్ర శాసనసభలో ఉద్ఘాటించారు.

సరిహద్దులో పాకిస్తాన్ అవలంబిస్తున్న తుపాకీ సంస్కృతి గురించి ప్రభుత్వానికి పూర్తిగా తెలుసునని, సరిహద్దుల రక్షణకు సమర్థమైన చర్యలను ప్రభుత్వం తీసికొంటున్నదని శ్రీ సుఖాడియా స్పష్టంచేశారు.

రహస్య సమావేశాలు ఏర్పాటుచేసి, ప్రభుత్వం గైకొన్న వివిధ చర్యల గురించి ప్రతిపక్ష నాయకులకు వివరించ గలనని శ్రీ సుఖాడియా వాగ్దానం చేశారు.

రాజస్థాన్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాలలో పర్యటించిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా నేటి ఉదయం తిరిగి ఇక్కడికి వచ్చారు.

రాజస్థాన్-పాకిస్తాన్ సరిహద్దులో పాకిస్తాన్ ఉపద్రవాన్ని గురించి నేడు అసెంబ్లీలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యోగేంద్రనాథ్ వాయిదా తీర్మానం రూపంలో ప్రస్తావించారు.

కచ్—సింధు సరిహద్దులో ప్రశాంత పరిస్థితి

రాణ్‌కోట, ఏప్రిల్ 13 — పాకిస్తాన్ సేనలు నిన్న కాల్పులు జరిపిన కచ్-సింధు సరిహద్దులో నేటి ఉదయం ప్రశాంతంగా వున్నట్టు నే దిక్కడ వర్తమానం చేరింది.

సరిహద్దు సమీప ప్రాంతాలలో మామూలు పరిస్థితి ఏర్పడినట్టు తెలుస్తున్నది.

ఇటీలా వుండగా కేంద్ర రిజర్వు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ వి. జి. కలేల్కర్, గుజరాత్‌లో ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఇమ్‌దాలి కచ్ ప్రాంతం సందర్శించి నేడు ఇక్కడకు వచ్చారు

శ్రీ జాన్ ఫ్రీమన్ కలకత్తా రాక

కలకత్తా, ఏప్రిల్ 13—ఇండియాలో బ్రిటిష్ హైకమిషనర్ శ్రీ జాన్ ఫ్రీమన్ రాయల్ వైమానిక దళ విమానంలో నేటి మధ్యాహ్నం మద్రాసునుంచి ఇక్కడికి వచ్చారు.

ఆయన కలకత్తాలో రెండు రోజులు వుంటారు.

"ఎర్లీబర్డ్" వార్తా ఉపగ్రహం

వాషింగ్టన్, ఏప్రిల్ 13—కొత్త "ఎర్లీబర్డ్" వార్తా ఉపగ్రహం ద్వారా నిన్న అమెరికా, బ్రిటన్‌ల మధ్య టెలిగ్రాఫ్ సంకేతాలు విజయవంతంగా ప్రసారం చేయబడినవని ఇక్కడ అధికారులు ప్రకటించారు.

"మానవాతీతమైన నాగరికత కల మరొక ప్రపంచం"

—సోవియెట్ శాస్త్రజ్ఞుల విశ్వాసం

మాస్కో, ఏప్రిల్ 13—రోదసిలో కొన్నికోట్ల మైళ్ళ దూరాన భూలోకంలోని మనుష్యులకంటె మేధావంతమైన వారు నివసిస్తున్న గ్రహం వున్నదని, వారి నాగరికత మానవాతీతమైనదని సోవియెట్ శాస్త్రజ్ఞుడు కొందరు విశ్వసిస్తున్నట్టు విన్న రష్యన్ వార్తాసంస్థ "టాస్" వెల్లడించింది.

ఈ విమాన్న ప్రసంగంలోని మేధావంతులు కోవా (సి ఒ ఎ) - 102 రేడియో సంకేతాలను పంపారని సోవియెట్ రేడియో అంతరిక్ష శాస్త్రజ్ఞులలో ఒకరైన జెనాడీషోలో మిట్‌స్కీ ప్రకటించారు.

అట్టి సంకేతాలను పరలోకం నుంచి మానవులేకాక పంపివుండే వాటికి కారణ భూతమైన స్థానం "అతి స్వల్పమైనది" కాగలదని బ్రిటిష్ పరిశోధనాలయమైన జోడ్రెల్‌బ్యాంకి ఖగోళ శాస్త్రజ్ఞులు వ్యాఖ్యానించినట్టు మరొక రష్యన్ శాస్త్రవేత్త తెలిపారు.

విన్న రాత్రి జోడ్రెల్‌బ్యాంకివద్ద ప్రసిద్ధ బ్రిటిష్ ఖగోళ శాస్త్రవేత్త శ్రీ బెర్నార్డ్ లొవెల్ మాట్లాడుతూ, సోవియెట్ సిద్ధాంతాన్ని సమర్థించడానికి తగువద్ద సాక్ష్యాధారాలు లేవన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "మేము ఎట్టి నిర్ణయానికైనా రావడానికి ముందు ఎంతో సాక్ష్యాన్ని మేము పరిశీలించ వలసివుంది.

ఈ విశ్వంలోని ఇతర గ్రహాలలో నాగరికతలు వర్ధిల్లడానికి అవకాశాలు లేకపోలేదని పల్చని దేశాల విష్టాంతులు భావిస్తున్నారు.

ఆగోచరమైన స్థానంనుంచి రేడియో సంకేతాలు ప్రసార మౌతున్న వన్న వివయాన్ని ఖగోళ శాస్త్రజ్ఞుడు షోలోమిట్‌స్కీ ఇటీవల కనుగొన్నాడన్న విస్మయకరమైన వార్తను "టాస్" వెల్లడించింది.

ఈ రేడియో సంకేతాల క్రమ పద్ధతితో ప్రసార మౌతున్నవని, ప్రతి పంద రోజులకొకసారి ఇవి నివసస్తున్నవని రష్యన్ శాస్త్రవేత్త తెలిపారు.

మాస్కో ప్రకటన జాగ్రత్తతో పరిశీలించదగినదని ప్రసిద్ధ అమెరికన్ ఖగోళ శాస్త్రవేత్త డాక్టర్ లాయిడ్ మోబ్జ్ న్యూయార్క్‌లో వ్యాఖ్యానించాడు.

కొలంబియా యూనివర్శిటీలో ఖగోళ శాస్త్రాధ్యక్షుడైన డాక్టర్ మోబ్జ్ ఇలా అన్నారు: "ఇహలో విజమే కావచ్చు కాని సాక్ష్యా ధారాలేమిటో ఇవమిత్థంగా తెలుసుకోకుండా నిర్ణయానికి ఎవరైనా రాకూడదు.

"గ్రహాంతరం నుంచి ప్రసారమయ్యే వివిన్న రకాల రేడియో సంకేతాల స్వభావాలు మనకు తెలుసు. అయితే సి ఒ ఎ - 102 రేడియో కేంద్రం నుంచి వెలువడుతున్న రేడియో తరంగాలు ఇప్పటికి తెలిసిన రేడియో తరంగాల స్వభావాలకు విన్నమైనవని నేను అభిప్రాయపడుతున్నాను."

అమెరికాలో తుపాను బీభత్సం

248 మంది మరణం: కోట్ల కొలది డాలర్ల ఆస్తి నష్టం

చికాగో, ఏప్రిల్ 13— ఆదివారంనాడు తుపాను బీభత్సంలో మరణించినవారి సంఖ్య 248 దాకా పెరిగింది.

తుండగుడు దోపిడీలు వగైరా అకృత్యాలకు పాల్పడకుండా నిరోధించే నిమిత్తం తుపానులో అపారనష్టానికి గురిఅయిన పట్టణాలలో సైనికులు, పోలీసులు గస్తీకాశారు.

మొత్తం 37 సార్లు గాలివానలు 500 మంజల్లప్రాంతాన్ని అల్లకల్లోలం చేశాయని అమెరికా వాతావరణ శాఖ తెలియజేసింది.

ఇండియానా రాష్ట్రంలో ఇటువంటి బీభత్సం మున్నెన్నడూ జరగలేదని పోలీసులు అన్నారు 150 లక్షల డాలర్ల ఆస్తినష్టమైపోయిందని.

మిచిగన్‌లో 47 మంది మరణించారు. 200 లక్షల డాలర్ల ఆస్తి నష్టమైపోయింది.

గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి విస్తరణ

పరిశ్రమల అభివృద్ధికి అవసరమని ఢిల్లీ సభలో ప్రధాని శ్రీ శాస్త్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13—

గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి, ఆ ప్రాంతాలలో లభించే విద్యుచ్ఛక్తిపై ఆధారపడి వుంటుందని, చతుర్థ ప్రణాళిక ముగిసే నాటికి దేశంలో లక్ష గ్రామాలకుపైగా విద్యుచ్ఛక్తి సరఫరా కాగలదని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నే దిక్కడ చెప్పారు.

నే దిక్కడజరిగిన పంజాబ్ నేషనల్‌బ్యాంకి 70వ వార్షికోత్సవంలో ప్రధాన మంత్రి మాట్లాడుతూ గ్రామీణరంగంలో ఆర్థికంగా గట్టి పునాదులు ఏర్పడడానికి బ్యాంకింగు సౌకర్యాలను గ్రామాలకు విస్తరించేయడం అవసరమని నొక్కి చెప్పారు.

సరిహద్దు పరిస్థితి నుంచి, పెరుగుతున్న ధరలవరకుగల అన్నిరకాల సమస్యలను దృష్టిలో పెట్టుకున్నపక్షంలో ఆర్థికపరమైన జాగ్రత్త అవసరమని శ్రీ శాస్త్రి అన్నారు.

రైతులకు తక్కువ వడ్డీపై బ్యాంకులు ఋణాలు మంజూరు చేయాలని, పొదుపుచేసే అలవాటును వారిలో ఇనుమడింప జేయాలని ప్రధాన మంత్రి కోరారు.

గ్రామీణ ప్రాంతాలకు, సంచార బ్యాంకి గు సౌకర్యాలను, పంజాబ్ నేషనల్ బ్యాంకివారు కలిగిస్తున్నందుకు ఆయన ప్రశంసించారు. ఈ సౌకర్యాన్ని దేశంలోని అన్ని గ్రామాలకు కలుగజేయాలని చెప్పారు

మన దేశంలో అభివృద్ధి పథకాలను అమలుజరపడానికి కావలసిన విధులను సమకూర్చుకొనడానికి ప్రస్తుతం విదేశ సహాయం ప్రధాన సాధనంగా వున్నదని, దేశావసరాలను ఇతర సమస్యలను దృష్టిలో పెట్టుకున్న పక్షంలో చాలా సహాయం కావలసివున్నదన్న విషయాన్ని గుర్తించగలమని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

విదేశాలనుంచి పొందుతున్న సహాయం, దేశం స్వయంపోషణ కావాలన్న లక్ష్యంతో వినియోగమవడేటట్టు చూడాలని, ఆయన నొక్కి చెప్పారు.

జంటనగరాలలో ఒకిడ్ వేడుకలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 13—జంటనగరాలలో ముస్లిములు నేడు ఇక్రిడ్ పండుగను వైభవోపేతంగా జరుపుకొన్నారు.

సూర్యోదయ మయ్యేవరికి మహమ్మదీయులు కొత్తదుస్తులు ధరించి జంటనగరాలలోని మసీదులలో ప్రార్థనలు జరిపారు.

"ఇద్-గా"లో లక్షమందికిపైగా ముస్లిం ప్రార్థనలు జరిపినట్టు తెలుస్తున్నది రాకపోకలకు అంతరాయం కలుగకుండా పోలీసులు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు

దక్షిణ వియత్నాంలో గెరిల్లాలపై అమెరికా విమానాలదాడి

సైగాన్, ఏప్రిల్ 13—

సైగాన్‌కు ఈశాన్యంగా సుమారు 290 మైళ్ళ దూరంలో బిక్ దిన్ రాష్ట్రంలో వున్న కమ్యూనిస్టు వియత్‌కాంగ్ గెరిల్లాలపై రెండు అమెరికా హెలికాప్టర్లు దాడి చేసినవని, ఇరవై మంది గెరిల్లాలు మరణించారని నిన్న ఇక్కడ అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు.

హెలికాప్టర్లు వియత్నాం సైనికులకు సహాయంగా పనిచేస్తున్నవని. అవి కిందకు వెళ్ళినప్పుడు ఆటోమాటిక్ ఆయుధాలతో కాల్పులు జరపబడినవని, అప్పుడు రెండు అమెరికా విమానాలు మరకుపాకులతో, రాకెట్లతో ఎదురు కాల్పులు జరిపాయని ఆయన అన్నారు.

సైగాన్‌కు ఉత్తరంగా 25 మైళ్ళ దూరంలో మరొక సంఘటన జరిగింది ప్రభుత్వ సేనలు వియత్‌కాంగ్ స్థావరాన్నికనుగొన్నాయి. నది వేల పౌండ్ల బియ్యం నిల్వలు స్వాధీనం చేసికొనబడ్డాయి.

శాంతి చర్చలకు హానోయ్ షరతులు

హానోయ్, ఏప్రిల్ 13 —

నిన్న ఉత్తర వియత్నాం నేషనల్ అసెంబ్లీలో ప్రధాని పామ్‌వాన్‌డాంగ్ ప్రసంగం చేస్తూ, వియత్నాం సంక్షోభ పరిష్కారానికి నాలుగు షరతులు విధించినట్టు ఉత్తర వియత్నాం వార్తాసంస్థ ప్రకటించింది.

ఆ షరతులు;

1. వియత్నాంపై 1954 జెనీవా ఒప్పందాన్ని గౌరవించాలి. దాని ప్రధాన సూత్రాలను కచ్చితంగా తప్పకుండా వర్తింప జేయాలి;

2 దక్షిణ వియత్నాంనుంచి అమెరికా సేనలను ఉపసంహరించాలి. దక్షిణ వియత్నాంపై దురాక్రమణకు వ్యక్తిచేస్తాలి. ఉత్తర వియత్నాంపై దురాక్రమణ చర్యలను విరమించాలి.

3. దక్షిణ వియత్నాం జాతీయ విమోచన సమాజ్య కార్యక్రమ ప్రాతిపదికపై దక్షిణ వియత్నాం వ్యవహారాలను పరిష్కరించాలి.

4 విదేశీయుల జోక్యంలేకుండా వియత్నాం ఏకీకరణ జరగాలి.

ఈ ప్రణాళికకు విరుద్ధమైన కేడీ తమకు ఆమోదయోగ్యమయినదని కాబోలదు ఫామ్ వాన్‌డాంగ్ పక్కనుంచేశారు.

లోకంతీరు

"నేను ప్రారంభిస్తున్నాను - కానీ తరవాత వెలగకపోతే నా పూచీ లేదు."

వినియోగదారుల సహకార సంఘాలు

ఈ యేడు రూ. 300 కోట్ల మేరకు వాణిజ్యం చేయగలవని ఆశాభావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13—

వినియోగదారుల సహకార సంఘాలను విస్తృతపరుస్తూ, స్థిరీకరించే పథకాన్ని త్వరితంగా కొనసాగించాలని, స్టోర్సులు 1965 వ సంవత్సరంలో మూడు వందల కోట్ల రూపాయల వాణిజ్యాన్ని నిర్వహించాలని భావిస్తున్నట్టు అధికార ప్రకటన ద్వారా తెలియవస్తున్నది.

గత సంవత్సరం వినియోగదారుల స్టోర్సు 128.9 కోట్ల రూపాయల వాణిజ్యం మాత్రమే చేశాయి.

1965 వ సంవత్సరంలో తాము నిర్వహిస్తున్న వస్తువుల విషయంలో పట్టణ ప్రాంతాల వినియోగదారుల 14.8 శాతం అవసరాన్ని వినియోగదారుల స్టోర్సుకు తీర్చగలవని తలుస్తున్నారు. గత సంవత్సరం 9.5 శాతంమాత్రమే తీర్చాయి.

కేంద్రంవారు తలపెట్టిన వినియోగదారుల స్టోర్సు 1964 లో 61 కోట్ల రూపాయల అమ్మకం నిర్వహించింది. ఈ సంవత్సరం 150 కోట్ల రూపాయలకు పెరగగలదని అశిస్తున్నారు.

కేంద్ర పథకాన్ననుసరించి నిర్వహించిన ప్రాథమిక వినియోగదారుల స్టోర్సు తమ వాణిజ్యాన్ని 37 కోట్ల రూపాయల నుంచి 60 కోట్ల రూపాయల వరకు పెంపొందించుకొనగలవని అశిస్తున్నారు. మిగిలిన అన్ని వినియోగదారుల స్టోర్సులు 1965 లో తమ వాణిజ్యాన్ని 60 కోట్ల రూపాయలకు పెంచుకొనగలవని తలపోస్తున్నారు. గత సంవత్సరం వీరి వాణిజ్యం 31 కోట్ల రూపాయలు.

1963-64 లో గ్రామీణ సహకార సంఘాలు 67.2 కోట్ల రూపాయల విలువగల వినియోగదారుల వస్తువులను అమ్మకంచేశారు. 1964-65 వీరి అమ్మకం నూరుకోట్ల రూపాయలకు, 1965 లో 150 కోట్ల రూపాయలకు పెరగగలదని అశిస్తున్నారు.

ఎగ్జిక్యూటివ్ అధికారులకు, ముఖ్యమయిన నిర్వాహకులకు శిక్షణ ఇవ్వడానికి బొంబాయిలో వినియోగదారుల వాణిజ్య నిర్వహణ కేంద్ర సంస్థను నెలకొల్పారు.

ఎనిమిది వారాల వ్యవధిగల కోర్సులను సంస్థవారు నిర్వహించారు. దీనికు దుకాణాలకు చెందిన 85 మంది ఎగ్జిక్యూటివ్ అధికారులు ఈ కోర్సులలో పాల్గొన్నారు. ఈ శిక్షణావకాశాన్ని పెంపొందించడానికి స్వీడన్ సహకార శిక్షణాలు సంస్థలో చేరారు.

11 వ చేనేత సప్తాహము
చేనేత వస్త్ర ప్రదర్శనము
11-4-65 నుండి 18.4.65 వరకు
విజయవాడ ఆంధ్ర జింఖానా క్లబ్ ఆవరణములో జరుగును.
స్పెషల్ రిబేటు ప్రతి 1 రూ. పైన 10 పైసలు
14-4-65 బుధవారం కార్యక్రమములు
సా॥ గం॥ 6.00 కు బహిరంగసభ
సభాధ్యక్షులు : శ్రీ తాళ్ళ కోటివీరయ్య.
ఉపన్యాసకులు : గౌ॥ శ్రీ తోట రామస్వామి
సహకార శాఖామంత్రి, ఆంధ్రప్రదేశ్.
శ్రీ V. K. దాస్, I. A. S., ఆంధ్రప్రదేశ్ హ్యాండ్ లూమ్ డైరెక్టరు.
శ్రీ ఆవుల గోపాలకృష్ణయ్య అడ్వకేటు, తెనాలి.
రా॥గం॥ 7 00కు "ఏకపాత్రాభినయం" శ్రీ ఎ.వి జి. కృష్ణమాచార్యులు, కుందేరు.
7.45కు "భరతనాట్యం" కుమారి పి.వి. లక్ష్మీకాళేశ్వరి, విజయవాడ.
8.45కు "విక్రాంతి" నాటకం. సత్యకళానికేతన్, విజయవాడ.

నేడే
14—4—65
ఏలూరు
శ్రీగోపాలకృష్ణటాకీస్

తేనె మనసులు
తారల పరిచయం :
మూడు అటలకు ఈ చిత్రంలో
నటించిన ముఖ్య నటీనటులు
మీకు పరిచయం చేయబడతారు.
మి ఆశీర్వాదాన్ని ఆకాంక్షించే....
BABU MOVIES

బాబూ మూవీస్
శ్రీఫిలింస్

రేపే
15—4—65
గుంటూరు
శ్రీలక్ష్మీపిక్చర్ ప్యాలెస్

1965 ఏప్రిల్ 14 బుధవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
చైత్ర శుద్ధ త్రయోదశి
త్రయోదశి : ఉ॥ 6.57
చతుర్దశి : తె॥ 5.31
ఉత్తర : మ॥ 12.59
వర్జ్యం: రా॥ 9.10 నుంచి 10.44వరకు

1965 ఏప్రిల్ 15 గురువారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
చైత్ర పూర్ణిమ
పూర్ణిమ : తె॥ 4.32
హస్త : మ॥ 12.23
వర్జ్యం : రా॥ 8.44 నుంచి 10.20 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

పాక్ ఆగడం

కచ్ సరిహద్దును గురించి చర్చలకు పాకిస్తాన్ తనసంసిద్ధతను వెల్లడించిందట. ముందు అధికారుల స్థాయిలోను, ఆ తరువాత మంత్రుల స్థాయిలోను, చర్చలు జరగాలని సూచించిందట. ఈవిషయాన్ని మొన్న హోం మంత్రి శ్రీ నందా లోక సభలో తెలియజేశారు. చర్చలకు మనంకూడా సిద్ధంగానే వున్నట్టు సమాధానం పంపబోతున్నామని కూడా ఆయన చెప్పారు.

చర్చలకు పాకిస్తాన్ తన సుముఖతను వెల్లడించడం ముదావహమే. అయితే అంతకు ముందు ఇండియా చర్చలను ప్రతిపాదించినప్పుడు పాకిస్తాన్ తిరస్కరించింది. ఇప్పుడు తన దురాక్రమణను ఇండియా దృఢంగా ఎదుర్కొనడంతో స్థి లొంగివచ్చింది.

చివరకు కచ్-సింధు సరిహద్దుపై చర్చలు జరగవచ్చు; యుద్ధ విరమణ, దురాక్రమణ ఉపసంహరణలపై అంగీకారం కుదరవచ్చు. కొన్నాళ్ళు ప్రశాంతంగానే వుండవచ్చు. అయితే, పాకిస్తాన్ తిరిగియుద్ధ విరమణను ఉల్లంఘించదని, దురాక్రమణ జరపబోదని హామీ లేదు. అదే ప్రదేశంలో కాకపోయినా, సరిహద్దులలో మరొకచోట అది ఇంకొకసంఘర్షణ లేవదీయవచ్చు. కయ్యానికి కాలు దువ్వడం, వెనుకకు తగ్గడం, ముందుకు వచ్చి కవ్వించడం దానికి ఆటగా, పరిపాటిగా తయారైంది. ఇది జరిగినప్పుడల్లా ఇండియా ఒక గందరగోళపు స్థితికి లోనవుతున్నది.

ఇటీవల సరిగా ఇదే పరిస్థితి ఏర్పడింది. ముందు కచ్ బీహార్ సరిహద్దులో పాకిస్తాన్ కొన్ని రోజుల పాటు వరసగా కాల్పులు జరిపి ఉద్రిక్తతను సృష్టించింది. చివరకు అక్కడ యుద్ధ విరమణ జరిగి అక్కడి సమస్య ఒక విధంగా పరిష్కారమైనట్టు భావిస్తుండగా తిరిగి పశ్చిమాన కచ్ - సింధు సరిహద్దులో భారత భూభాగంపై దురాక్రమణ జరిపి రెండు గస్తీ కేంద్రాలు నెలకొల్పింది. అది స్వాధీనం చేసుకున్న మన గస్తీ కేంద్రాన్ని మన సైన్యం వెళ్ళి పునరాక్రమించుకోవలసి వచ్చింది.

ఈ లోగానే అస్సాం - తూర్పు పాక్ సరిహద్దులో పాకిస్తాన్ సేనలను సమీకరిస్తున్నదని వార్తలు వస్తున్నాయి. గోల్పారా - ధుబ్రిరంగం సరిహద్దు పొడవున అది సైన్యాలను చేర్చడాన్ని బట్టి ఈ సారి పోరాటాన్ని తిరిగి అటువైపు మళ్ళించడం పాకిస్తాన్ ఎత్తుగడగా ఊహించవచ్చు.

ఒకచోట యుద్ధ విరమణ, మరొకచోట దురాక్రమణ - ఈపద్ధతిలో పాకిస్తాన్ వ్యూహం నడుస్తున్నది. పాక్ సేనలు కాల్పులు జరిపినప్పుడల్లా ఎదురుకాల్పులు జరపడం, విరసన తెలపడం, చర్చలను ప్రతిపాదించడం తప్పితే భారత ప్రభుత్వం ఇంతకంటె సమర్థమైన ప్రతివ్యూహాన్ని ఆలోచించడంలేదు. ముందు చొరవగా తెగబడి ఒకపర్యాణీనుకొనడం పాకిస్తాన్ వంతుకాగా, దానికి ప్రతిక్రియగా మాత్రమే మనం ఎదురు చర్యలు తీసికొనడం పరిపాటి అయింది. మనపై పగతో వ్యవహరిస్తున్న ఒక దేశంపట్ల ఈ విధమైన వైఖరి సౌజన్యం అనిపించుకోదు; అసమర్థతగా, బలహీనతగానే పరిగణించబడుతుంది. ఆవిధంగా పరిగణించడం వల్లనే పాకిస్తాన్ మనతో తలచుకున్నప్పుడల్లా తగవు తెచ్చుకుంటున్నది; తిరిగి రాజీ పడుతున్నది. తన ఇష్టంవచ్చినరీతిగా ఆటలాడుతున్నది; మనలను ఆడిస్తున్నది.

ఈ అనిశ్చిత, బలహీన వైఖరికి వెంటనే స్వస్తి చెప్పడం అవసరం. పాకిస్తాన్‌తో కరకుగా, మొరకుగా వ్యవహరించాలి. సరిహద్దుల రక్షణకు సైన్యాన్ని సర్వసన్నద్ధంగా వుంచి, దురాక్రమణ చేయడానికి పాకిస్తాన్ వెరచేవిధంగా చేయాలి. ఇప్పటి మన ధోరణి ఉండవలసినంత దృఢంగా, సుస్పష్టంగా వున్నట్టు తోచడం లేదు.

"అత్యవసర పరిస్థితిని ఉపసంహరించాలి"

అఖిల భారత మితవాద కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థన

న్యూఢిల్లీ ఏప్రిల్ 13— నిర్బంధంలో వున్న డజెన్యూల సందరను వెంటనే విడుదల చేయాలని, అత్యవసర పరిస్థితిని ఉపసంహరించాలని, రక్షణ నిబంధనలను రద్దుచేయాలని అఖిల భారత మితవాద కమ్యూనిస్టు పార్టీ నిన్న ఇక్కడ కోరింది.

"కేరళపై బలవంతంగా రుద్దిన రాష్ట్రపతి పాలనను ఉపసంహరించాలని కూడా పార్టీ కోరింది.

కమ్యూనిస్టు పార్టీ జాతీయ కౌన్సిల్ ఏడు రోజుల సమావేశం నిన్న ఇక్కడ ముగిసింది, అన్ని అతివాద ప్రజాస్వామ్య శక్తుల సహకారంతో ఈకోర్కెల సాధ్యం నిమిత్తం ప్రభుత్వంపై పత్రికి తేవడాన్ని ఒక ప్రచారోద్యమాన్ని నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది.

మహాగుజరాత్ జనతా పరిషత్తు నాయకత్వంలో ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికలలో మన విజయాన్ని సాధించిన అహమ్మదాబాద్ పౌరులను పార్టీ అభినందించింది.

దేశ సమైక్యతా పరిరక్షణకు నెహ్రూహామీలను కాపాడబద్ధం చేయడం అవసరమైనదని, హిందీయేతర ప్రజల మనస్సులలోగల భయాందోళనలను తొలగించడానికి తగు చర్యలు సమకైకొనాలని జాతీయ కౌన్సిల్ ఆమోదించిన తీర్మానం పేర్కొన్నది.

ఆంధ్రప్రదేశ్‌నుంచి కేరళకు 30 వేల టన్నుల బియ్యం

తిరువేంద్రం, ఏప్రిల్ 13— మద్రాసు నుంచి 20 వేల టన్నుల బియ్యం. ఆంధ్రప్రదేశ్‌నుంచి 30 వేల టన్నుల బియ్యం, మైసూరు నుంచి 12 వేల టన్నుల బియ్యం కేరళకు రేటాయించారు.

ఈ నెలాఖరులోపల 60 వేల టన్నుల బియ్యాన్ని కేరళకు సరఫరా చేస్తారు.

మద్రాసు వర్యటనను ముగించుకొని నిన్న ఇక్కడకు తిరిగివచ్చిన సివిల్ సప్లయిస్ కమిషనర్ శ్రీ కె. ఎస్. మీనన్ పత్రికా ప్రతినిధులకు పై విషయాలను తెలియజేశారు.

మద్య విక్రయశాల ముందు పికెటింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— మద్యం అమ్మవద్దని, క్రిగావద్దనిప్రచారంచేస్తూ, 15 మంది నిన్న ఇక్కడ ఒక మద్యవిక్రయశాల ముందు పికెటింగ్ జరిపారు. వీరిలో అయిదుగురు స్త్రీలు నున్నారు.

గంటన్నరసేపు జరిగిన ఈ పికెటింగ్‌ను అఖిల భారత మద్య నిషేధ కౌన్సిల్ ఏర్పాటు చేసింది. పికెటింగ్ చేసినవారు మద్య విక్రయశాల వెనువల నుంచొని వచ్చే పోయేవారికి కరపత్రాలను పంచిపెట్టారు.



అల్జీర్స్‌లో చౌఎన్-లైతో షేక్ అబ్దుల్లా : "కాశ్మీర్‌ను నాకిస్తే, ఇండియాను నీకిస్తా"
("శంకర్స్ వీక్లీ" సౌజన్యంతో)

గ్రామాలకు బ్యాంకింగ్ వ్యవస్థ విస్తరణ

—శ్రీ బి. ఆర్. భగత్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13—

గ్రామీణ ప్రాంతాలకు తమ కార్యకలాపాలను విస్తరించడాన్ని గురించి వాణిజ్య బ్యాంకులు ఆలోచించాలని, ప్రణాళికల ఉద్దేశ్యాలను, లక్ష్యాలను సాధించాలంటే బ్యాంకింగ్ వ్యవస్థలో ఇట్టి మార్పు రావడం అవసరమని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిన్న ఇక్కడ చెప్పారు.

అలహాబాద్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయ భవనానికి, ఆ బ్యాంకు శత జయంతి సందర్భంగా ప్రారంభోత్సవం చేస్తూ, గ్రామీణ ప్రాంతాలనుంచి ఆర్థిక వనరులను సమీకరించడానికి బ్యాంకులు యత్నించాలని, అట్టి స్థితిలో వుండాలని శ్రీ భగత్ చెప్పారు. దీనికితోడు బ్యాంకులు వ్యవసాయం పనులకు ఋణాలరూపేణా పెట్టుబడులుఅందజేయాలని, వ్యాపారాయిక, గ్రామీణ పరిశ్రమలకు సహాయం చేయాలని ఆయన అన్నారు.

డిపాజిట్లు తీసుకొనే, ఋణాలు మంజూరు చేసే నాన్ బ్యాంకింగ్ సంస్థలపై అజమాయిషీ నహించడానికి తగిన పుస్తు అధికారాలను వినియోగించుకోవాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన తెలిపారు.

వినిమయ వస్తువుల ధరలు

11 పాయింట్లు తగ్గినట్టు టి. టి. కె. ప్రకటన

లక్నో, ఏప్రిల్ 13—వినిమయ వస్తువుల ధరలు మొత్తంమీద 163 పాయింట్ల నుంచి 152 పాయింట్లకు తగ్గినవని, మరి 15 పాయింట్లమేరకు తగ్గించాలని తాము సంకల్పించామని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి మొన్న ఇక్కడ చెప్పారు.

ఇందుకు గట్టిదర్యాప్తు తీసుకుంటున్నామని దీనివల్ల ఫలితం చేకూరగలదని ఆశిస్తున్నామని ఆర్థికమంత్రి చెప్పారు.

గుప్తవనం స్వాధీనం చేయవలసిందిగా ప్రజలకు చేసిన విజ్ఞప్తి ఫలితం ఏమిటి అని ప్రశ్నించగా ఇప్పటివరకు ఇందుకు పదైనా నత్ఫలితం కానరాలేదని ఇంకా రెండు వారాల మాసాల వ్యవధి కలదని అన్నారు.

గ్రామ సీమల సత్వరాభివృద్ధి

అనపర్తిలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అనపర్తి, ఏప్రిల్ 13— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కామ బ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడకు వచ్చిన సందర్భంలో స్థానిక రేడియో హౌస్ ఆవరణలో పౌరులు ఘన స్వాగతం మిచ్చారు. శ్రీ పత్రికాజీ వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంట్ రాజా వత్సవాయి కృష్ణంరాజు బహద్దర్ అధ్యక్షత వహించారు.

తూర్పు గోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎస్.ఎ బి.పి. సత్యనారాయణరావు, కాపవరంమండలి, కాపవరపభనత్యులు కూడాపేదికపై ఆసీనులయ్యారు. విద్యార్థినుల ప్రార్థనానంతరం పంచాయతీ అధ్యక్షులు శ్రీ ద్వారంపూడి రాధాకృష్ణరెడ్డి, పురజనుల తరపున శ్రీ పొణగూటి వెంకటరెడ్డి సోదరులు స్వాగత పత్రాలు చదివి సమర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ, 345 కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయబడుతున్నవని, ఏడు వందల కోట్ల రూపాయల పెట్టుబడితో అభివృద్ధి పథకాలు రూపొందించబడినాయని, వ్యవసాయికంగా, పారిశ్రామికంగా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి విస్తారమైన కృషి కొనసాగిందబడుతున్నదని, ప్రగతిశీల దృక్పథంతో ప్రజలంతా ఇందుకు సహకరించాలని, ముఖ్యంగా గ్రామసీమల సత్వరాభివృద్ధికి సమగ్ర కృషి అవశ్యకత ఎంతైనా కలదని ఉద్బోధించారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13—ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహిస్తున్న భారతీయ బృందంవారు 25 వేల అడుగుల ఎత్తున నాలుగవ శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

విశాఖపట్నం అభివృద్ధికై రు. 5 కోట్ల గ్రాంటు

కేంద్రం ఇవ్వాలని సిటీ డెవలప్‌మెంట్ బోర్డు విజ్ఞప్తి

విశాఖపట్నం, ఏప్రిల్ 13—మొన్న ఇక్కడ జరిగిన సిటీ, డెవలప్‌మెంట్ బోర్డు సమావేశంలో ఈ క్రింది తీర్మానాలను ఆమోదించారు:

(1) పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో టౌన్ ప్లానింగ్ ట్రస్ట్ అధ్యక్షులు శ్రీ గురురెడ్డి పూర్తిగా విఫలమైనందువల్ల, ఆయనస్థానే మరొక సమర్థుడైన అధికారను నియమించవలసిందని సిటీ డెవలప్‌మెంట్ బోర్డు రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నది. గత రెండున్నర సంవత్సరాలలో ట్రస్టు నిర్వహణకై మునిసిపల్ నిధులనుంచి ఖర్చుపెట్టిన రెండులక్షల రూపాయలు వృధాఅయినట్టు కనిపిస్తున్నది. పట్టణ అభివృద్ధికై 1962 లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అయిదులక్షల రూపాయల గ్రాంటును శ్రీ గురురెడ్డి వినియోగించలేక పోయారు. టౌన్ ప్లానింగ్ స్టేట్ డైరెక్టర్ తయారుచేసిన మాస్టరు ప్లానును ఆయన అమలు చేయకుండా బుద్ధిపూర్వకంగా నిలిపివేశారు. ఆయన ఈ పదవిలోనే ఇంకా వున్నట్లయితే పట్టణ అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వాన్నుంచి వచ్చేసహాయంరాకపోవచ్చు. ధనం వృధాకావడమేగాక విశాఖపట్నం అభివృద్ధిచెందే అవకాశం లేకపోవచ్చు. ఎందుచేతంటే గత రెండున్నర సంవత్సరాలుగా మాస్టర్ ప్లానును సంబంధించిన వివరాలతో కూడిన ప్లానులను, అంచనాలను తయారు చేసి ప్రభుత్వానికి పంపలేదు.

(2) విశాఖపట్నం అభివృద్ధి విషయమై కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి రాష్ట్ర ముఖ్యమంత్రి, సీనియర్ అధికారులతో సమాలోచనలు జరిపినందుకు సిటీ డెవలప్ మెంటు బోర్డు హర్షిస్తున్నది. పట్టణాభివృద్ధి నిమిత్తం కనీసం అయిదు కోట్ల రూపాయల గ్రాంటు ఇవ్వాలని సిటీ డెవలప్ మెంట్ బోర్డు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది.

(3) పట్టణ అభివృద్ధి యోజనా రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనత వహించక సంవత్సరానికి రు.25 లక్షల చొప్పున కొన్ని సంవత్సరాలవరకు గ్రాంటు ఇవ్వాలని సిటీ డెవలప్ మెంట్ బోర్డు కోరుతున్నది. పట్టణ అభివృద్ధికై అయిదు కోట్ల రూపాయల గ్రాంటును కేంద్ర ప్రభుత్వంనుంచి పొందడానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ వెళ్లి కృషిచేయాలి.

(4) శ్రీ బ్రహ్మానందరెడ్డి విశాఖపట్నం వచ్చినపుడు, పై విషయాలను వివరించడానికి వాటిని గురించి సత్వర చర్యలు తీసుకోవాలని కోరడానికి అయనను ఒక ప్రతినిధివర్గం కలుసుకోవాలని సిటీ డెవలప్‌మెంట్ బోర్డు తీర్మానించింది.

నేపాల్ రాజుకు హిందూమహాసభ ఆహ్వానం

పాట్నా, ఏప్రిల్ 13— ఏప్రిల్ 24 నుంచి 26 వ తేదీ వరకు ఇక్కడ జరగనున్న మహాసభకు హాజరు కావలసిందిగా నేపాల్‌రాజు మహేంద్రను అఖిల భారత హిందూమహాసభ ఆహ్వానించినట్టు ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ బోధ్ నారాయణ్ సింగ్ తెలియజేశారు.

ఆహ్వాన సంఘ సమావేశం మొన్న జరిగింది. కమ్యూనిస్టు, కాంగ్రెసు హిందూ నాయకులను వ్యయంగా కలుసుకొని హిందువులుగా మహాసభకు హాజరు కావలసిందిగా ఆహ్వానించడానికి ఆహ్వానసంఘం నిశ్చయించింది

సభా స్థలికి చంద్రగుప్త నగర్‌గా నామకరణం చేయాలనికూడా నిశ్చయించబడింది.

ఇండియా' కెనడా సంబంధాలు

హైదరాబాద్‌లో హైకమిషనర్ వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 13—కెనడాభారత దేశాల మధ్య ప్రస్తుతం సంబంధాలు బాగున్నాయని వీటిని అభివృద్ధి పరచడానికి తాను కృషి చేస్తానని భారతదేశంలోని కెనడా హైకమిషనర్ శ్రీ రోనాల్డ్‌మిచ్నర్ నిన్న ఇక్కడ చెప్పారు.

శాంతిని పరిరక్షించడంలో భారత,కెనడాలు కలసి మెలసి ఉన్నాయని ఆయన చెప్పారు.

శ్రీ రోనాల్డ్ మిచ్నర్ నిన్న సాలార్ జంగ్ మ్యూజియంను సందర్శించారు. రాష్ట్ర గవర్నర్‌ను దర్శించారు.

భారత అభివృద్ధి పథకాలకు కెనడా సహాయం విషయం ప్రస్తావిస్తూ, సంవత్సరానికి 470 లక్షల డాలర్ల సహాయం చేస్తున్నదని ఆయన అన్నారు.

బొంబాయిలోని అణుశక్తి కేంద్రం, మద్రాసులోని కుంధా ప్రాజెక్టులకు కెనడా సహాయం చేసింది. దక్షిణ రాజస్థాన్‌లో మరొక అణుశక్తి కేంద్రం నిర్మాణం అయిందన్నారు. ఇది పూర్తికావడానికి మూడు, నాలుగు సంవత్సరాలు పడుతుంది ఈ కేంద్రం ఉత్పాదకశక్తి రెండువందల మెగావాట్స్ ఉంటుందని ఆయన తెలియజేశారు.

భారతదేశంలో ప్రయివేటు రంగంలో పెట్టుబడులను పెట్టడానికి కెనడా ప్రయివేటు వ్యాపారులు ముందుకు వస్తున్నారు.

భారతదేశంలో తమకు విద్యావకాశాలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు. వ్యవసాయరంగంలో కూడా కొంతచేయాలని తాను భావిస్తున్నట్టుగా ఆయన చెప్పారు.

విశాఖపట్నం వేసవి రాజకీయ పాఠశాల

మే మొదటి తేదీ నుంచి ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 13 — ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం వారి ఆధ్వర్యాన విశాఖపట్నం వేసవి రాజకీయ పాఠశాల ఏడువిడుతలుగా మే ఒకటి, రెండు, మూడు తేదీలలో జరుగుతుంది.

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం కార్యదర్శి, శాసనసభ్యుడు శ్రీ లక్ష్మణరావును ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తారు.

మే మొదటి తేదీన రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావు తరగతులకు ప్రారంభోత్సవం చేస్తారు శ్రీయుతులు వి. బి. రాజు, భగవంతరావు జి. వి. కొండయ్య, ఎం. వి. ఎస్. సుబ్బరాజు, ఎం. జగన్నాథరావు వివిధ విషయాలపై ప్రసంగిస్తారు.

పరిశీలకుల ఉపన్యాసాన్ని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి కొనిస్తారు. శిక్షణ పొందినవారికి సర్టిఫికెట్లు పంచిపెడతారు.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు

రెండు సంవత్సరాలపాటు అధ్యక్షుడుగా శ్రీ ముత్తారెడ్డి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 13—

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘానికి అధ్యక్షులుగా శ్రీ జి. ముత్తారెడ్డి రెండు సంవత్సరాల పాటు తిరిగి ఎన్నికయ్యారు.

శ్రీ కె. రామచంద్రారెడ్డి అసోసియేట్ అధ్యక్షులుగా, శ్రీ ఎ. బి. సుల్తాన్, శ్రీ కె. వి. కృష్ణారెడ్డి ఉపాధ్యక్షులుగా, శ్రీ డి. రాజన్న జనరల్ సెక్రటరీగా శ్రీయుతులు పి. రామబ్రహ్మం, కె. డి. పండరీనాథ్, పి. ఆంజనేయులు కార్యదర్శులుగా. శ్రీ ఎం. రాధాకృష్ణ ఆర్థిక కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

శ్రీయుతులు వామన్‌రావ్ అంజుట్టి, జి. రామయ్య ఎ. ధర్మారెడ్డి. డి. వీరయ్య, జి. ముత్యంరెడ్డి, వరదరాజులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయారు.

ప్రగతి పథంలో శ్రీకాకుళం జిల్లా

శ్రీకాకుళం జిల్లా పత్రికా రచయితలు, సంపాదకులు, జిల్లా పౌర సంబంధాల సమాచార శాఖ అధికారి శ్రీ టి. ప్రకాశరావు ఆధ్వర్యాన ఇటీవల అయిదు రోజులపాటు శ్రీకాకుళం జిల్లాలో సందర్శించిన ఈ జిల్లాలో నిర్వహించబడుతున్న అభ్యుదయ పథకాలను తిలకించారు.

అనుదాంవలసలో కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిన విజ్ఞాన మందిర్‌లో భూపరిశీలనకు సంబంధించిన రిసెర్చ్ పరికరాలు, టైప్ రైటింగ్ మ్యూజియం వ్యవసాయదారులకు ఎంతగానో ఉపయుక్తమవుతున్నవి.

అనుదాంవలసలో సుగర్ ఫ్యాక్టరీలో 5 949 మంది పనివారు వున్నారు. రు 3,40,000 మూల ధనంతో కైరుణ సహకార పద్ధతిలో దీనిని స్థాపించడం వలన వారికి పైలట్ ప్రాజెక్టు స్కీమ్‌లు, తదితర ప్రయోజనాల కింద చెరకు విత్తనం, ఎరువులు, తగినంత నీరు, రవాణా సబ్సిడి ఏర్పడినందువల్ల 40 000 ఎకరాలలో 4,5 తాలూకాలలో చెరకు పంట వండించి సంవత్సరం 1 60,000 మెట్రిక్ టన్నుల చెరుకుతో 1,42 000 బస్తాల పంచదార ఉత్పత్తిచేశారు. రోజుకు 1,200 మెట్రిక్ టన్నుల నుంచి 1 600 మెట్రిక్ టన్నుల వరకు చెరకు ఆడిస్తే తెపానిటీ పెంచారు.

నారాయణపురం ప్రాజెక్టు

రు 96.10,000 లతో నాగావళినదికి ఆనకట్ట నిర్మించి, కుడివైపు 30 మైళ్ళు, ఎడమవైపు పది మైళ్ళు కాలువల ద్వారా శ్రీకాకుళం, పాలకొండ, చీపురుపల్లి తాలూకాలకు నీటి ఏర్పాటు జరిగినది, తద్వారా 6,461 టన్నులు అధికపంట సమకూరింది.

పాలకొండ తాలూకా పెదపేట పారంలో ప్రభుత్వం 146 ఎకరాలు మెట్టను మాగాణిగా మార్చి వోనెగ్డ్ ధానెల్ క్రింద, సమితులు ద్వారా మేలిరకం వరి విత్తనాలను రైతులకు సరఫరా చేయడమైనది 53 మెట్రిక్ టన్నుల వరి, 1,3 టన్నుల కాయధాన్యాలు పండించారు.

నీరంపేట పీఆర్సీ సమితిలో కుద్దవల్లి గిరిజనకాలనీలో 50కుటుంబాలకు గృహవసతి, కుటుంబానికి అయిదు ఎకరాల భూవసతి, జతయెద్దులు, వ్యవసాయ పనిముట్లు ఇచ్చి పరపతి సంఘం, పాఠశాల, బావి ఏర్పాటులో స్వయం సౌఖ్య జీవితం వారిలో కనుపించింది. నీరంపేటలో హాస్పటల్, పిల్ మైక్రోస్ ప్రైమరీ హెల్త్ సెంటర్, రహదారుల ఏర్పాట్లు జరుగుతున్నవని ఆ సమితి అధ్యక్షులు శ్రీ స్వామిబాబు వ్యక్తపరచారు.

శ్రీ

జి. వి. సుబ్బారావు
("ఆంధ్రజ్యోతి" విలేకరి,
శ్రీకాకుళం)

పాలకొండలో నందివాడ ఆనకట్ట స్కీమ్‌కు మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య మూడు సంవత్సరాల క్రితం పునాది వేశారని అది నిర్మించలేదని, వంకిని స్ట్రిక్ట్ పడిపోయి ఎనిమిది సంవత్సరాలైనా తిరిగి నిర్మించనందున రహదారి సౌకర్యంలేదని, రు. 9,10,000 లు రైతులకు కరిప్, రబీ అప్పులు, 14 ఒంగోలు ఆబోతులు, ఏడు మూర్రాజాతి పోతులు సమితిలో రైతులకు ఇవ్వామని సమితి అధ్యక్షులు శ్రీ అప్పల నాయుడు తెలిపారు.

కత్తులకవిటి పంచాయతీ జిల్లాలో ఉత్తమమైనదిగా ఎన్నుకొనబడినది. పైలట్ స్కీమ్ క్రింద 220 ఎకరాలు, పౌల్ట్రీ నిర్మాణం, కాలువలు-రోడ్లు, చేపల పరిశ్రమ పురోగతిలో వున్నవి. శ్రమదానంతో, గ్రామస్థుల ధన సహాయంతో నిర్మించబడింది.

నాగావళి కుడికాలవ వద్ద పార్వతీపురం సబ్‌కలెక్టర్ శ్రీ వి. చంద్రమౌళి, అసిస్టెంట్ ఇంజనీర్ కంసి కాలవలో రాతిని నిర్మూలించే పని చూపాడు, 13 నీటి పారుదల స్కీమ్‌లలో 11 పూర్తిఅయినాయని, మరి నీరు అవుతున్నవని చెప్పాడు, డివిజన్‌లో జలాధారాలు పూర్తిగా వినియోగపడుతున్నవి. పట్టిగడ్డ రిజర్వాయర్ నిర్మాణమైనది.

సీతానగరం ఆనకట్ట

13 లక్షలతో నిర్మించబడి 41% ఫలితం సమకూర్చి 2 900 ఎకరాలకు నీటిని అందిస్తున్నది.

సీతానగరం సందరా ఫ్యాక్టరీలో భారత చెరకు ఉత్పత్తి పోటీలో ప్రథమ బహుమతిని పొందిన శ్రీ బొబ్బిలి కుమారరాజా (ఎం. సి.) పెంచిన చెరకు 30 అడుగుల పొడవుతో ఎకరాకు 137 టన్నుల చెరకు ఉత్పత్తి చేశాడు.

బొబ్బిలిలో ఇండస్ట్రియల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్ రు. 1 60,000 తో స్థాపించి 256 మందికి కమ్మరం, వడ్రంగం, ఫిట్టర్, మెకానిస్ట్, వెల్డర్, టర్నర్, మోటార్ మెకానిక్, ఎలక్ట్రీషియన్ ట్రయినింగ్ 15 నెలలు ఇవ్వబడుతున్నది. 3 వంతు స్కాలర్‌షిప్‌లు ఇవ్వబడినవి. బొబ్బిలి మహారాజా షష్టిపూర్తి సందర్భంలో సందర్శ ఉత్పత్తిపరుడు, మహారాజా కాలేజి నిర్మించారు. వీణా పారిశ్రామిక సహకార సంఘంలో వీణలు నిర్మించబడినవి. రు. 6,000 లు విలువగల వీణలు తయారయినవి. పిఠాపురంలో మహిళాభ్యుదయ కార్యక్రమం సెంట్రల్ సోషల్‌వెల్ఫేర్ బోర్డు అనాథశ్రీలకు VIII స్టాండర్డు వరకు శిక్షణ, వృత్తి ఇస్తున్నది.

బాడంగి ప్రాంతం పిరియాలో జీడి, నీలగిరి చెట్లను 200 ఎకరాలలో నాటాడు. దొంకిన వలసలో రు. 25 500 తో ఆర్. సి. వర్క్ దాత్రిశుద్ధిచేస్తున్నది.

సరసవ్వపేటలో 20 సంవత్సరాలుగా సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వారి అనాథ గోశాల నడవడంలో 44 మంది బాలురున్నారు. ఈ విలేజ్ స్కీమ్ 38 గ్రామాలకు అరు సెంటర్లలో వన సంరక్షణ కార్యక్రమం రు.1,30,000 ల అప్పుతో జరిగింది.

పెక్కులిలో కాలేజికి కృషి

పెక్కులిలో సబ్ కలెక్టర్ శ్రీ ఎన్. చక్రవర్తి పెక్కులిలో రు.3½ లక్షలతో మంచినీటి పథకానికి, కాలేజి నిర్మాణానికి కృషి జరుగుతున్నదని, పెక్కులి పంచాయతీ జిల్లాలో ప్రథమంగా వచ్చినదని చెప్పారు.

స్వర్గకాలువకు పెక్కులిలో ఆర్. సి. సి. స్పన్‌పైప్ కోపరేటివ్‌సొసైటి. ఇచ్చాపురంలో జీడిపండ్ల, జామ్ పరిశ్రమ సొసైటి స్థాపించడానికి కృషిజరుగుతున్నది. పెక్కులి పంచాయతీ సమితి ఏరియాలో మూడులక్షల రూపాయల అప్పులో రూరల్ మేన్ పవర్ యిటిలైజేషన్ స్కీమ్ జమలు చేశాడు. తద్వారా ఏ పంచాయతీకి ఆ పంచాయతీ చెరువుల మరమ్మతు, రోడ్లనిర్మాణం నీడి. ప్రోగ్రామ్‌లో సహకారించినందుకు ద్వితీయ ప్రమాణికలో రు. 3,000 లు పంచాయతుల ఆదాయం వుండగా ఈనాడు అది రు. 1,16,000 లు అయినది. 145 గ్రామాలకు నూతులు ఏర్పడినవి.

నందిగాం గ్రామం తాడంపల్లితో హరిజన్ కాలనీ పేకేజ్ ప్రోగ్రామ్ అమలుచేసి ప్రథమ బహుమతి రెండేండ్లు పడనగ పొందినది.

పైడిభీమ ప్రోజెక్టు పోంపేట తాలూకాలో రు 8 లక్షలతో పదిమైళ్ళ కాలవద్వారా 6,300 ఎకరాలకు నీరు అందించినది.

బూర్వలో కొబ్బరి మొక్కల పెంపకం కేంద్రంలో 10 000 మొక్కలు తయారై జిల్లాలో రైతులకు రైతులకై పంపిణీ అవుతున్నవి. అక్కడి లోయర్ ఇంద్రకీలా స్కూలులో 18 మంది విద్యార్థులు శిక్షణపొందుతూ జిల్లాలో హైస్కూళ్ళకు ఇన్‌స్ట్రెక్టర్స్‌గా తీసుకొనబడుతున్నారు. 200 చదరపుమైళ్ళగల ఉద్యానవనం కొబ్బరితోటలు, జీడి, మామిడి అభివృద్ధి పరచిన పండ్లు, నీరు, జీడి పరిశ్రమల వల్ల కేరళవలె అభివృద్ధి పొందగలదు.

ఇచ్చాపురంలో సమితి అధ్యక్షులు శ్రీ బెందాళం వెంకటేశ్వరశర్మ, బి. డి. ఓ శ్రీ కామశాస్త్రి ఉద్యానంలో నీళ్ళకు కటకట పడుతున్న నాలుగు అయిదు గ్రామాలకు ఒక పెద్ద నూయిచొప్పున 70, 80 అడుగులలోతున రు. 15 000ల అప్పుతో నిర్మించడంజూపారు.

సముద్రప్రాంత మందలిగ్రామాలలో వంద అడుగుల త్రవ్విన నూతిలో నీరుమాదు. రహదారులు లేవు. మత్స్య పారిశ్రామికులకు వృత్తి నశించింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తగు కృషి చేయవలసి వున్న ఈ ప్రాంతంలో నీటి అంతటిని సద్వినియోగపరచిన వీరందరికి వృత్తి ఏర్పడగలదు గ

చైనా చేస్తున్న ఇండియా వ్యతిరేక ప్రచారం

అరబ్ దేశాలు నమ్ముడంలేదని ఢిల్లీ సభలో శ్రీ కృష్ణమీనన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13—

ఇండియాకు వ్యతిరేకంగా చైనా చేస్తున్న ప్రచారాన్ని అరబ్ దేశాలవారు నమ్ముకున్నారని భారతదేశంలో ఎవ్వరైనా భావిస్తూవుంటే అది పెద్ద తప్పుదమే కాగలదని మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ మొన్న ఇక్కడ చెప్పారు.

వైరోలో పాలస్తీనా సమస్యపై జరిగిన అరబ్‌దేశాల సదస్సులో పాల్గొని, బక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసరేను కలుసుకొని ఇటీవలనే ఇక్కడకు తిరిగివచ్చిన శ్రీ మీనన్, అఫ్రో-ఏషియన్ సమైక్యతా సాధనసంఘం భారతదేశ శాఖవారు ఏర్పాటుచేసిన సమావేశంలో "మధ్య ప్రాచ్యంలో ప్రస్తుతపరిస్థితి" అన్న అంశంపై ప్రసంగించారు.

కొలంబో ప్రతిపాదనలను చైనా అంగీకరించి, తాను దురాక్రమణ జరుపకముందు వున్న స్థితివెనుకకు ఇప్పుడు మరలి వెళ్ళాలన్నదే ఇండియా-చైనా సరిహద్దు వివాదం వల్ల బక్య అరబ్ రిపబ్లిక్ వహిస్తున్న వైఖరి అని శ్రీ మీనన్ చెప్పారు. తనకు తెలుసున్నంతవరకు బక్యఅరబ్ రిపబ్లిక్ ఇదే విధానాన్ని అవలంబించగలదని ఆయన పేర్కొన్నారు.

ఇండియా కమక ఆసీనవిధానాన్ని అవలంబించడం కొనసాగిస్తే అరబ్‌దేశాలతో మన చేశ సంబంధాలు మరింత పటిష్టం కాగలవని విన్నందేహంగా చెప్పవచ్చునని ఆయన అన్నారు.

చౌతా అబుల్లా చర్చలపట్ల మసానీ ఖిరసన

రాజకోట, ఏప్రిల్ 13—చైనా ప్రధాని చౌ ఎన్-లైతో చౌతా అబ్దుల్లా సమావేశాన్ని, చర్చలను స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసానీ మొన్న విమర్శించారు.

అంతరంగిక సమస్యపై చౌతా అబ్దుల్లా చైనా ప్రధానితో చర్చించడం గర్హనీయమని శ్రీ మసానీ అన్నారు.

తన ఆశయసాధనకై చైనా కమ్యూనిస్టుల సహాయ సహకారాలను సంపాదించడానికి చౌతా అబ్దుల్లా ప్రాకులాడినందువల్ల ఆయనకు కాశ్మీర్ ప్రజలతుగాని ఎట్టిప్రయోజనమూ రాదని, దానివల్ల మొత్తం ఉపఖండం భద్రతకే హాని కలిగే ప్రమాదం వున్నదని శ్రీ మసానీ హెచ్చరించారు.

కాంగ్రెస్ పట్ల ప్రజాదరణ

శ్రీ పాటిల్ ఉద్బోధ

బెరంగాబాద్, ఏప్రిల్ 13—జనసామాన్యంలో కాంగ్రెస్ పార్టీ ఖ్యాతి సన్నగిల్లుతున్నదని. ఈ దీటినచదాన్ని అరికట్టకపోతే గాంధీజీ, నెహ్రూలు సంపాదించిన ఖ్యాతి కారణంగా గత మూడు సాధారణ ఎన్నికలలోను విజయం చేకూర్చుతున్న పార్టీ సాంప్రదాయాన్ని నిలబెట్టుకోలేదని రైల్వేశాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ మొన్న ఇక్కడ చెప్పారు.

ప్రజాభిమానాన్ని చూరగొనడానికి కష్టపడినవని చేయవలసిందిగా కాంగ్రెస్ కార్యకర్తలను సంబోధిస్తూ మొన్న రాత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రసంగించారు. ప్రతిపక్షాలు తగినంత బలాన్ని చేకూర్చుకోలేదని అందువలన ఇప్పటికీ ఇంకా అలస్యం కాలేదని ఆయన అన్నారు.

ముంబాయిలోనూ వేడుకలకలిగిస్తున్నాయని ఘాతాత్వాలకు అతీతంగా ఏ రాష్ట్రం కాదు. కాంగ్రెస్‌వారి మంచి అనేక విశ్యాలలను నివేదం దురదృష్టం అని శ్రీ పాటిల్ అన్నారు. సంఘవిద్రోహ శక్తులను అణచివేయాలని చెప్పారు. ఈ ఇబ్బందిని కొనసాగని ఇవి పగ్నివర్యతంలా తయారవుకుందని ఆయన తెలియజేశారు పంజాబ్, ఒరిస్సాలను ఉదాహరణగామాచించారు.

వర్గీకృత ప్రకటనలు

కావలెను

మా వల్లిశేషమ్మగుండి ప్రతి నెలా వెలువడుచున్న డిటెక్టివ్ నవలలకు ప్రతిదీపికలోను ఏజంట్లు కావలెను. క్రిబుల్-ని-వల్లిశేషమ్మ, శేరావ్ సీతారామ 'కాపీ మిల్స్', పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా.

టెండరు నోటీసు

1965-66 సంవత్సరానికి అచ్చువసులకు 20.4.65 వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు రు. 100/- ల ఎర్నెస్టుమనీ డిపాజిట్టుతోపాటు సీల్డు టెండర్లు మరల స్వీకరింపబడతాయి. ఈ క్రింది సంతకందారుకు దరఖాస్తుచేసి టెండరు వరతులను ఉచితంగా పొందవచ్చును.

(సం) ఆర్. రామానుజులు నాయుడు,
సెక్రటరీ & స్పెషల్ ఆఫీసర్,
పాలకొల్లు మునిసిపాలిటీ, 8.4.65.

భారతీయ పోలీసు అపహరణ సంఘటన

దర్యాప్తుకు పాకిస్తాన్ అంతరాయంపై లోకసభలో శ్రీ స్వర్ణసింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— పాకిస్తాన్ కడచిన అక్టోబర్ 12వ తేదీన కాల్పులు జరిపి, భారతీయ పోలీసును అపహరించారని చెప్పబడే సంఘటనపై ఇటీవల పాకిస్తాన్‌తో జరిగిన సంయుక్త దర్యాప్తు సమావేశంనుంచి పాకిస్తాన్ ప్రతినిధిగా పాల్గొన్న ఒక వింగ్ కమాండర్ ఆకస్మాత్తుగా సమావేశంనుంచి వెళ్లిపోయిన తీరుపై త్రిపుర ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌కు విరసన తెలిపింది.

పాకిస్తాన్ తరఫున హాజరు వరవడిన ప్రతినిధి సాక్షిని విచారిస్తున్న సందర్భంలో ఆ సాక్షిని కాస్ వరీక్ చేసిన పక్షంలో పాకిస్తాన్ అధికారుల వాదనలోని కపట స్వరూపం బెల్లడి కాగలదని, కట్టుకథ అని తేలగలదని భావించి, పాకిస్తాన్ వింగ్ కమాండర్ ఆకస్మాత్తుగా సంయుక్త దర్యాప్తు భగ్నపరచివేసినట్టు విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ మన్న లోకసభలో వెల్లడించారు.

తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వం యదార్థ విషయాలను తొలిపుచ్చి, సంయుక్త దర్యాప్తులో పాల్గొన్న భారతీయ ప్రతినిధిపై నిరాధారమైన ఆరోపణలను చేసిందని శ్రీ స్వర్ణసింగ్ తెలిపారు.

తిత్వాల్ రంగంలో గురువారం జరిగిన సంఘర్షణలో ఇద్దరు పాక్ సైనికులు హతం

శ్రీనగర్, ఏప్రిల్ 13. తిత్వాల్ రంగంలో గురువారం ఉదయం పాకిస్తానీయులు భారతీయ సరిహద్దు గస్తీ సైనికులతో తలపడినప్పుడు ఇద్దరు పాకిస్తానీ సైనికులు విహతులైనారు.

పాక్ సైనిక బలగాలు యుద్ధవిరమణ రేఖను ఉల్లంఘించి తిత్వాల్ రంగంలోని భారతీయ గస్తీకేంద్రంపై తేలికరకం మరతుపాకులతోను, రాకెట్‌లతోను వైఖిళ్ళతోను దాడిచేశారని, భారతీయ గస్తీ సైనికులు దమణ కాల్పులు జరిపారని అధికార రీత్యా ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

ఈ దాడిని భారతీయ సైనిక బలగాలు తిప్పికొట్టాయని, యుద్ధ విరమణ శ్రేణి పొడవునా వున్న పాక్ గస్తీ కేంద్రాలు భారీ ఎత్తున కాల్పులు జరిపాయని తెలుస్తున్నది.

పాక్ సైనికులలో ఇద్దరు మరణించారు. రాకెట్లు, మర తుపాకులు, మందు గుండు సామగ్రి వుండే పెట్టెలు ఖాళీ కొన్ని దిగ విడిచి పారిపోయిన సైనికుల వలాయనం చిత్తగిలరని. ఈ సంఘర్షణలో ఒక భారతీయ జవాను గాయపడ్డాడని ఈ వార్తలు తెలుపుతున్నవి.

సిక్కిం యాత్రికులకు వీసాల నిరాకరణ : పాక్ ప్రభుత్వం చర్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13 — రావల్పిండికి దక్షిణంలోవున్న నీక్కు పుణ్యక్షేత్రం పంజా సాహిబ్‌కు వెళ్ళడానికి అదనపు సిక్కు యాత్రికులకు పాకిస్తాన్ ప్రభుత్వం వీసాలు నిరాకరించినట్టు అధికార ప్రతినిధి ఒకరు విన్న ఇక్కడ తెలియజేశారు.

అదనపు యాత్రికులకు వీసాలు మంజూరు చేయవలసిందిగా కరాచీలోని భారత హైకమిషన్ కార్యాలయంవారు పాక్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

లోగడ దరఖాస్తులు పెట్టిన వారికికూడా వీసాలు చాలా ఆలస్యంగా చేరినవని, అంతు చేత వీరు లాహోర్ వెళ్ళే విమానాన్ని అందుకొనలేకపోవచ్చునని ఈ ప్రతినిధి పేర్కొన్నారు.

ఫరక్కా బరాజ్

1970-71 నాటికి పూర్తికాగలదని పశ్చిమబెంగాల్ మంత్రి వివరణ

ఫరక్కా (పశ్చిమ బెంగాల్) ఏప్రిల్ 13— ఫరక్కా బరాజ్ నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నాయని 1970-71 నాటికి నిర్మాణం పూర్తి కాగలదని ఆశిస్తున్నామని పశ్చిమ బెంగాల్ నీటిసాదుదల శాఖమంత్రి శ్రీ భట్టాచార్య మొన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ఈ ప్రాజెక్టువలన కలకత్తా పోర్టుకుఎంతో లాభం చేకూరగలదని, రెండు కోట్ల రూపాయల విలువగల భారీ పరికరాలు ఈప్రాజెక్టుకు అవసరమవుతాయని. ఇంతకో కోటి రూపాయలు విడుదలగల పరికరాలను దేశంలోని సంస్థలే సరఫరా చేస్తాయని ఆయన చెప్పారు.

ఇండియా - పాకిస్తాన్ సరిహద్దులు

ఇంకా గుర్తులుపెట్టని ప్రాంతాల వివరాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— పాకిస్తాన్‌తో కల సరిహద్దులో గుర్తులుపెట్టబడిన ప్రాంతాలేవో, ఇంకా గుర్తులుపెట్టబడని ప్రాంతాలేవో విన్న లోకసభలో తెలియజేయబడ్డాయి.

శ్రీ వి. రి. జడూతో, మరికొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సహాయ మంత్రిణి శ్రీమతి లక్ష్మి మీనన్ సమాధానమిస్తూ ఈ దిగువ ప్రాంతాలలో గుర్తులుపెట్టే కార్యక్రమం పూర్తి అయిందని ప్రకటించారు.

(1) మొత్తం 1240 మైళ్ళ పొడవుగల పశ్చిమ బెంగాల్- తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో 1070 మైళ్ళు;

(2) మొత్తం 550 మైళ్ళ పొడవుగల త్రిపుర- తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో 184 మైళ్ళు;

(3) మొత్తం 620 మైళ్ళ పొడవుగల అస్సాం తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో 432 మైళ్ళ

ఈ దిగువ సరిహద్దు ప్రాంతాలలో గుర్తులుపెట్టే కార్యక్రమం ఇంకా పూర్తి కాలేదు.

(1) దిగువ చోల్లగల పశ్చిమ బెంగాల్-తూర్పు పాకిస్తాన్ సరిహద్దు భాగాలు: బెరుబారి, హిలి, మహాసందు, దోరంగ్, కరాబోవా పరుల వెంబడి ప్రాంతాలు. హంకర్ ఖాల్, బైభారికాల్ పరుల ప్రాంతాలు;

(2) త్రిపుర-తూర్పు పాకిస్తాన్ సరిహద్దు భాగాలు;త్రిపుర- సిల్చెట్ ఉపరంగం, త్రిపుర చిటగాంగ్, చిటగాంగ్ పర్వత ప్రాంతాల ఉపరంగం. త్రిపుర-నోఖాలీ ఉపరంగం త్రిపుర-నోఖాలీ ఉపరంగంలో 22 మైళ్ళు.

(3) అస్సాం-తూర్పు పాకిస్తాన్ సరిహద్దు: మిజో; జిల్లా-చిట్‌గాంగ్ పర్వత ప్రాంతాల ఉపరంగంలో 190 మైళ్ళు. ఉమావతి గ్రామసమీపాన వున్నంతమైళ్ళు. లాతి జిల్లా-దుమదాని గ్రామాల సమీపాన అరు మైళ్ళు.

కాంగ్రెస్ ఎం. పి. ల సమావేశంలో శ్రీ శాస్త్రి వివరణ

పాకిస్తాన్ యథాపూర్వక పరిస్థితి నెలకొల్పితేనే కచ్ సరిహద్దు విషయంలో పాకిస్తాన్‌తో ఎట్టి సంభాషణలను ఇండియా జరపదని ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి కాంగ్రెస్ ఎం. పి. ల సమావేశంలో చెప్పినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో హాజరుయిన ఇండియా శాంతిని కోరుతున్నదని, అయితే అది గౌరవప్రదంగాను హుందాగాను, వుండాలని ఆయన అన్నారు.

ప్రధాని శాస్త్రి ప్రసంగం అంతకుముందు లోకసభలో చేసిన ప్రకటన వరకలో నేనున్నది. ప్రభుత్వ విధానాన్ని పక్షుల ఏకగ్రీవంగా బలపరిచినట్టు తెలుస్తున్నది.

కచ్ సరిహద్దులో దురాక్రమణ చేసిన భూభాగంనుంచి పాకిస్తాన్ వైదొలగేవరకు ఇండియా సంభాషణలకోసం ఆతురత చెందుతున్నదన్న అభిప్రాయాన్ని దానికి కలుగజేయ రాదని కాంగ్రెస్ పార్టీ పక్షులు పేర్కొన్నారు.

ఇండియా విదేశాంగ విధానంలో విమర్శ ఏమీ లేదని ఆయన చెప్పినట్టు తేలుస్తున్నది.

వియత్నాం సమస్య

వియత్నాంలో పోరాటం విస్తరించకుండా నిరోధించడానికి ఇండియా ఇటీవల తీసికొన్న చర్యలను ఆయన వివరించారు. ఈ సమావేశంలో శ్రీయుతులు బి. కె. పి. సిన్హా, కె. డి. మాలవీయ, గజరాజ్‌సింగ్, చతుర్వేది, కమలనయన్ బజాజ్, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ప్రభృతులు ప్రసంగించారు.

పాకిస్తాన్ సైనికులు అమెరికన్ ఆయుధాలను వినియోగిస్తున్న విషయాన్ని అమెరికా ప్రభుత్వం దృష్టిని తీసికొని వెళ్ళడం జరిగిన దనికూడా శ్రీ శాస్త్రి చెప్పినట్టు తెలుస్తున్నది.

లోకసభ సమావేశం ముగిసిన వెంటనే జరిగిన ఈ సమావేశం 75 నిమిషాలపాటు జరిగింది.

ఇండియా - పాకిస్తాన్ సైనికాధికార్ల సమావేశం

షిల్లాంగ్, ఏప్రిల్ 13— ఇండియా-పాకిస్తాన్ ప్రాంతీయ సైనికాధికారుల సమావేశం నిన్న ఇండియా వైపువగల గస్తీ కేంద్రాల వద్ద జరిగిందని ఇక్కడ అధికార వర్గాలు తెలియజేశాయి.

అస్సాం-తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని కరీంగంజ్ సమీపాన గల గోవిందపూర్ ప్రాంతంలోని భారత భూభాగంనుంచి తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ దళం ఉపసంహరించుకున్నదని ఈ వర్గాలు తెలియజేశాయి. పాకిస్తాన్ సైనికులు ఈ ప్రాంతంలోకి ఏప్రిల్ 7వ తేదీన చొచ్చుకువచ్చారు.

అస్సాం-తూర్పుపాకిస్తాన్ సరిహద్దులో కిందటి శనివారంనుంచి పాకిస్తానీయులు ఎక్కడా కాల్పులు జరపలేదని ఈ వర్గాలు ప్రకటించాయి.

పాకిస్తాన్ సైనికులచే భారత కర్షకుని అపహరణ

జమ్మూ, ఏప్రిల్ 13— యుద్ధ విరమణ శ్రేణి సమీపాన చాంబ్ ప్రాంతంలో ఒక ఇండియా రైతు తన పొలంలో గడిపికోసుకొంటూ వుండగా పాకిస్తాన్ సైనికులు అపహరించుకుని పోయారని తెలియవచ్చింది.

ఈ సంఘటన రెండురోజులక్రితం జరిగింది.

పాకిస్తాన్ సరిహద్దు గస్తీ సైనికులు సరిహద్దు దాటివచ్చి, మన రైతును ఎత్తుకొని పోయారని.

ఐక్యరాజ్యసమితి పరిశీలకులకు ఈ విషయం తెలియజేయబడింది.

సరిహద్దు సంఘర్షణలలో ఆర్గురు పాకిస్తానీయుల మృతి

జమ్మూ, ఏప్రిల్ 13— కడచిన రెండు రోజుల లోపల చాంబ్, రుంగర్ రంగాలలో ఇండియా సరిహద్దు గస్తీ దళాలతో జరిగిన సంఘర్షణలలో ఆర్గురు పాకిస్తానీయులు మరణించారని అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

పాకిస్తానీయులు 26 యుద్ధ విరమణ ఉల్లంఘనలు జరిపారు. వాటిపై సమితి పరిశీలకులకు విరసన లేఖలు అందజేయబడ్డాయి.

పాకిస్తాన్ పొరుగు ఆక్రమణ సరిహద్దు దాటి, ఇండియా భూభాగంలో ప్రవేశించి, ఇండియా గస్తీ దళాలపై కాల్పులు జరపడం సమితి పరిశీలకులు స్వయంగా చూచారు ఇండియాకు ఎట్టి నష్టాలు జరగలేదని తెలియవచ్చింది.

త్రిపుర సరిహద్దు ప్రాంతాన్ని పాకిస్తాన్ ఆక్రమించిందా?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13—త్రిపుర-తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని ఇలయా ప్రాంతం పాకిస్తాన్ ఆక్రమణలో వున్నట్లన్న విషయం నిజం కాదు విన్న లోక సభలో విదేశ వ్యవహారాల సహాయమంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ ఇందిందాడు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ మరికొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు శ్రీమతి మీనన్ సమాధానమిస్తూ, ఇలయాకు అనుకునివున్న కొండ ప్రాంతంలోకి పాకిస్తానీయులు చొచ్చుకుని వచ్చారని, ఇది "వివాదాస్పదమైన ప్రాంతమ"ని చెప్పారు.

మంత్రిణి సమాధానం చెప్పిన తీరువల్ల డాక్టర్ రామమనోహర లోహియా, శ్రీ హేమ్ బరువా, శ్రీ ఎస్. ఎ. రంగా పరోక్షంగా పెక్కుమంది సభ్యులు ఆక్షేపణ తెలిపారు.

చేతిలోయున్నుకు రంగం కలిగించగల విషయాన్ని మంత్రులు చెప్పకూడదని శ్రీ బరువా అన్నారు.

డాక్టర్ లోహియా ఇలా అన్నారు : "ఇది ద్రోహకర ప్రభుత్వం."

అంతట స్పీకర్ శ్రీ హుకుంసింగ్ ఏ పార్టీనైన అట్టి పదజాలంతో చిత్రించడం సబబు కాదని చెప్పారు.

డాక్టరు లోహియా వ్యాఖ్యలవల్ల శ్రీ ఆర్. ఎల్. వ్యాస్ విరసన ప్రకటించారు. వాటిని తొలగించి వేయాలని ఆయన గోరారు.

తన అభిప్రాయాన్ని వ్యక్తపరచడం జరిగిందని స్పీకర్ చెప్పారు.

పాకిస్తాన్‌కు ఇండియా ఆక్షేపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13—గుజరాత్‌లో భారత భూభాగంపై "విస్ఫోటనంగా నీతిబాహ్యమైన దురాక్రమణ దాడుల" జరిపినందుకు పాకిస్తాన్ ప్రభుత్వానికి ఇండియా తీవ్ర ఆక్షేపణ తెలియజేసింది.

కరాచీలో ఇండియా హైకమిషన్ అందజేసిన విరసనలేఖ ఇలా తెల్పుతున్నది:-

"పాకిస్తాన్ దాడులు ఇండియాపై "హ్యూమాలోచిత దురాక్రమణలే", భారతీయ భూభాగం ఉల్లంఘనమేగాక, ఉభయ ప్రభుత్వాలకు అంగీకృతమైన సరిహద్దు విదంధనల అతిక్రమణే. కచ్-సింధ్ సరిహద్దులోని రెండు ఇండియా గస్తీస్థావరాలపై ఏప్రిల్9వ తేదీన పాకిస్తాన్ జరిపిన దాడులను ఉద్దేశించి ఈ లేఖ వ్రాయబడింది.

ఈ లేఖ ఇంకా ఇలా తెల్పుతున్నది :

"ఉభయదేశాల మధ్య వంగిభాన్నివృద్ధిం చడానికి, ఉద్రిక్తతను తెగ్గొట్టడానికి పాకిస్తాన్ ప్రభుత్వం కంకణం కట్టుకొన్నదనడానికి ఇదే ప్రత్యక్ష నిదర్శనాలు.

"భారత భూభాగంపై దురాక్రమణను పాకిస్తాన్ ప్రభుత్వం ఖాళీ చేయాలి. భారత భూభాగంనుంచి తన సైన్యంతో సహాయుధ బలాలను పాకిస్తాన్ ఉపసంహరించుకోవాలి.

ప్రాణాలకి, ఆస్తికి కలిగిన నష్టానికి తగినంత నష్టపరిహార మివ్వాలి. పాకిస్తాన్ ప్రభుత్వం చట్టవిరుద్ధమైన చర్యల వల్ల, దారుణమైన దురాక్రమణవల్ల ఈ నష్టాలు కలిగాయి.

"పర్దార్ వద్ద, సిగోకోటవద్దగల ఇండియా సరిహద్దు పోలీస్ కేంద్రాలపై 18 వ పంజాబ్ రెజిమెంట్‌తో సహా పాకిస్తాన్ సాయుధ బలాలు జరిపిన సాయుధ దాడులపట్ల భారత ప్రభుత్వం తీవ్ర ఆక్షేపణ తెల్పుతున్నది. కచ్-సింధ్ సరిహద్దులో దక్షిణంగా భారత భూభాగంలో చట్టబద్ధంగా నెలకొల్పిన ఇండియా సరిహద్దు పోలీసు స్థావరాలపై ఈ నిష్కారణమైనదాడి ఇండియాపై విస్ఫోటనమైన హ్యూమాలోచిత దురాక్రమణే భారత భూభాగం అతిక్రమణే. 1960 జనవరి 11 వ తేదీన అంగీకరించబడిన ఇండో-పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందంలో అంతర్భాగమైన గ్రాండు విదంధనల ఉల్లంఘనమే.

"ఏప్రిల్ 9 వ తేదీన పర్దార్ వద్దగల ఇండియా సరిహద్దు స్థావరంపై పాకిస్తాన్ సైన్యం భారీ శకటాలతో, శతఘ్నులతో దాడి చేశాయి. అదే రోజు సాయంకాలం సువిదితమయిన కచ్-సింధ్ సరిహద్దులో దక్షిణంగా భారతభూభాగంలో ముమారు ఏడుమైళ్ళ లోపల సిగోకోటవద్దగల ఇండియా పోలీస్ స్థావరంపైకూడా భారీఎత్తున దాడి జరపబడింది.

"భారత భూభాగంపై పాకిస్తాన్ సేనలు చట్టవిరుద్ధమయిన ఆక్రమణలను జరిపినందుకు కచ్-సింధ్ సరిహద్దుకు దక్షిణంగా వరుసగా 1300, 2000 గజాల దూరాలలో కంజార్ కోటవద్ద ఒకటి, దానికి పశ్చిమంగా మరొకటి చొప్పున రెండు గస్తీస్థావరాలను పాకిస్తాన్ నెలకొల్పినందుకు విరసన తెల్పుతూ 1965 యందు విరసన తెలియజేయబడింది.

పంచాయతీ పరిషత్తు ఉద్దేశ్యాలు, లక్ష్యాలు

ఢిల్లీలో జరిగిన చర్చాగోష్ఠిలో శ్రీ రాజేశ్వర్ పటేల్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13—

ప్రజాస్వామ్య సమాజం సభ్యులుగా తమ హక్కులను ఏ విధంగా వినియోగించుకోవాలి, తమ బాధ్యతలను ఏ విధంగా నిర్వర్తించాలి-ఈ అంశాలను గురించి ప్రజలకు బోధించడమే అఖిల భారత పంచాయతి పరిషత్తు ప్రధానోద్దేశ్యమని పరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వర్ పటేల్ చెప్పారు.

"అఖిల భారత పంచాయతి పరిషత్తు కార్యక్రమం, ఉద్దేశ్యాలు" అన్న అంశంపై చర్చాగోష్ఠిని ప్రారంభిస్తూ శ్రీ పటేల్ పై విధంగా తెలిపారు.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పథకానికి నిర్దిష్ట రూపాన్ని ఇవ్వడం, వివిధ దశలలోని పంచాయతి సంస్థలను పటిష్ఠం చేయడం ఈ రెండూ కూడా పరిషత్తు లక్ష్యాలని శ్రీ పటేల్ చెప్పారు.

భారతదేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ ఇంకా శైశవస్థలోనే వున్నదని, పంచాయతీ సంస్థల మంచి వాటికి దత్తమయిన అధికారాలను కేంద్రంకాని, రాష్ట్ర ప్రభుత్వాలకాని తీసివేయకుండా చూడడం అవసరమని ఆయన పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ అంటే కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను తగ్గించడం కాదని ఆయన వివరించారు.

ప్రస్తుత ప్రణాళికల విధానం ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా లేదని విమర్శిస్తూ, భారతదేశంవంటి దేశానికి గాంధీజీ చెప్పిన పథకంలో ప్రణాళికలను రచించడం తగుంగలదని ఆయన చెప్పారు.

లోకసభ స్థాయీ సంఘాల ఎన్నికలు

డిటెన్షన్‌లో వున్న సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనే ప్రతిపాదన పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— లోకసభ స్థాయీ సంఘాలకు జరిగే ఎన్నికలలో డిటెన్షన్‌లో వున్న సభ్యులు పోస్టు ద్వారా తమ ఓటును వినియోగించే ప్రతిపాదనను తాను పరిశీలించగలనని స్పీకర్ శ్రీ హుకుంసింగ్ విన్న ప్రకటించారు.

డిటెన్షన్‌లోవున్నవారికి రెండు మంజూరు చేయదరఖాస్తు చర్చకు వచ్చిన సందర్భంలో ఈ సమస్య తల ఎత్తినది.

డిటెన్షన్‌లోవున్నవారి ప్రశ్నలకు జవాబులు యివ్వడం జరుగుతుందని, దానిఅర్థం వారు ఇంకా సభాకార్యక్రమాల నిర్వహిస్తున్నట్టు కాగలదని శ్రీ హెచ్. వి.కామత్ అన్నారు. అందువేత ఇతర సభ్యులకు యిస్తున్నట్టు వారికికూడా అన్ని సదుపాయాలను కల్పించాలని సూచించారు.

డిటెన్షన్‌లోవున్న వారి ప్రశ్నలకు జవాబులు చెప్పడం మన ప్రజాస్వామ్య వ్యవస్థ పక్షమంగా పనిచేస్తున్నదనే దానికి నిదర్శనమని శ్రీ హిరేన్ ముఖర్జీ అన్నారు. స్థాయీ సంఘాల ఎన్నికలలో ఓటును వినియోగించడానికి ఇదే అవకాశాన్ని యివ్వాలని ఆయన అన్నారు.

పశ్చిమబెంగాల్ అసెంబ్లీలో స్పీకర్ పోస్టుద్వారా బ్యాలెట్ పత్రాలమనపని, తిరిగి పోస్టుద్వారా స్వీకరించారని ఆయన తెలిపారు.

హైదరాబాద్ ఎన్. జి. ఓ. ల కేంద్ర సంఘ కార్యవర్గం

హైదరాబాద్, ఏప్రిల్ 13— పొరుగు రాష్ట్రాలయిన మద్రాసు, మైసూరులతోపాటు రాష్ట్ర ఉద్యోగులకడవు భత్యం ఇంకా అలస్యం చేయకుండా పెంచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడానికి హైదరాబాద్ ఎన్.జి.ఓల కేంద్ర సంఘ కార్యవర్గం వారు మొన్న ఇక్కడ తీర్మానించారు.

ఫిబ్రవరి 12, ఫిబ్రవరి 13, మార్చి 11, ఏప్రిల్ 8 తేదీలలో పాకిస్తాన్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం ఇదివరలో లేఖలు పంపింది.

"పట్టవిరుద్ధమైన దురాక్రమణ చర్యలు తీవ్ర పరిణామాలకు దారితీయ గలవన్న విషయాన్ని పాకిస్తాన్ ప్రభుత్వ దృష్టికి భారత ప్రభుత్వం పదే పదే తీసికువచ్చింది. భారత ప్రభుత్వం ఇంతకుముందు పంపిన విరసనలేఖలను పాకిస్తాన్ ప్రభుత్వం లెక్కచేయలేదు.

"ఏప్రిల్ 9 వ తేదీన జరిగిన సంఘటనలు ఉభయ దేశాలమధ్య వంగిభాన్ని వృద్ధిచేయడానికి, ఉద్రిక్తతను హెచ్చించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం కంకణం కట్టుకొన్నదనడానికి నిస్సష్ట నిదర్శనాలు.

"భారత భూభాగంపై పాకిస్తాన్ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం కోరుతున్నది. ధైర్యంతో సహా అన్ని సాయుధ బలాలను ఉపసంహరించుకోవాలి. కంజార్‌కోటవద్ద భారత భూభాగంపై నెలకొల్పిన గస్తీ స్థావరాన్ని, కంజార్‌కోటకు పశ్చిమంగా కొత్తగా నెలకొల్పిన మరొక స్థావరాన్నికూడా పాకిస్తాన్ ఖాళీచేయాలి.

బొగ్గు పరిశ్రమ సమస్యలు

పరిష్కారానికి ఫైనాన్స్ కమిషన్ సభ్యుని సూచన

ధన్‌బాద్, ఏప్రిల్ 13 — బొగ్గు పరిశ్రమతో సంబంధం వున్న వివిధ మంత్రిత్వశాఖల ప్రతినిధులతో ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని, ఇందువలన బొగ్గు పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వెంటనే నిర్ణయాలు గైకొనడానికి వీలవుతుందని ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు శ్రీ మోహన్‌లాల్ గౌతమ్ మొన్న ఇక్కడ సూచించారు.

భారతీయ బొగ్గు వ్యాపారుల సంఘం 32వ వార్షిక సర్వ సభ్య సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, బొగ్గు పరిశ్రమ ప్రస్తుతం అనేక ఇబ్బందులకు లోనైనదని శ్రీ గౌతమ్ చెప్పారు.

అన్ని రకాల వినియోగదారులకు బొగ్గు లభ్యమయ్యేటట్టు చర్యలు గైకొనవలసిందిగా రైల్వేలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ దేశముఖ్‌కు లోకసభ శ్రద్ధాంజలి

వివిధపక్ష నాయకుల ప్రశంసలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13—మొన్న రాత్రి హృద్రోగంవల్ల మరణించిన కేంద్ర వ్యవసాయశాఖ మాజీ మంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశముఖ్ మృతికి విన్న లోకసభ శ్రద్ధాంజలి ఘటించింది.

డాక్టర్ దేశముఖ్ సేవలను ప్రస్తుతిస్తూ ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, స్పీకర్ శ్రీ హుకుంసింగ్, వివిధ పక్షాల నాయకులు ప్రసంగించారు. వెనుకబడిన వర్గాలకు, రైతులకు ఆయన చేసిన సేవను కొనియాడారు ఆయన స్మారకార్థం సభవాడు ఒక నిముషం మౌనం వహించారు.

విన్నట్టి ఉదయం సభ సమావేశమయి నప్పుడు డాక్టర్ దేశముఖ్ మరణాన్ని శ్రీలాల్ బహదూర్‌శాస్త్రి తెలియజేశారు. ప్రాచీన పక్షులని, రైతు నాయకులని ఆయన చెప్పారు. రైతులకోసం ఆయన చేసిన సేవను ప్రస్తుతించారు. అనేకమయినవిద్యాసంస్థలకు సహాయం చేశారని చెప్పారు.

శ్రీ దేశముఖ్ రైతులకు, వెనుకబడిన వర్గాలకు చేసిన సేవలను అచార్య ఎన్.జి. రంగా (స్వతంత్ర) ప్రొఫెసర్ హిరేన్‌ముఖర్జీ (కమ్యూనిస్టు) శ్రీ యు. కు. ఎస్. ఎస్. ద్వివేది (పి. ఎస్. పి.) రామచంద్రఖండి (జనసంఘ్), మదిరాజు లాగ్రి (ఎస్.ఎస్.పి.) ఎం. ఎస్. అనె (ఇండిపెండెంట్)లు కొనియాడారు.

ఒక గొప్ప జాతీయవాదిని, దేశభక్తుని మంచి పార్లమెంటేరియన్‌

స్త్రీలసంక్షేమానికి ప్రభుత్వం కృషి

బందరు మహిళా సేవామండలి రజతోత్సవ సభలో శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఏప్రిల్ 12— బందరు మహిళా సేవామండలి రజతోత్సవాలు జిల్లా కాంగ్రెస్ భవన ప్రాంగణంలో జరిగాయి. వేదికపై మహిళాసేవామండలి వ్యవస్థాపకులు శ్రీమతులు అవటపల్లె రాజ్యలక్ష్మమ్మ, దుల్లా వెంకట రమణమ్మ, పోతరాజు సత్యవతమ్మ, మల్లాది వెంకటరమణమ్మ, గండికోట కమలమ్మ, శ్రీయుతులు అవటపల్లె హనుమంతరావు, దుల్లా పట్టాభిరామయ్యగార్లను శ్రీమతి కాసు రామమ్మ బ్రహ్మానందరెడ్డి మాతవస్త్రాలతో సన్మానించారు.

శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధీశ్వరులు శ్రీ త్రివిక్రమ రామానంద భారతీ స్వాములవారి ఆశీర్వచనాలతో సభాకార్యక్రమాలు ప్రారంభమైనాయి.

సభను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తూ భారతదేశంలో అనాదిగా మంచి మాతృమూర్తులైన స్త్రీలను గౌరవిస్తున్నామని, స్త్రీజాతి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, బ్రణాళికలలో స్త్రీసంక్షేమ కార్యక్రమాలకు ఈ సంవత్సర కాలంలో 35 లక్షలు కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు.

స్కూలుఫైనల్ వరకు స్త్రీలకు ఉచిత విద్యాసౌకర్యాలు కల్పించామని, పుడుపులకు కూడా కల్పిస్తున్నామని, కుటుంబంలో స్త్రీ విద్యావతి అయితే ఆ కుటుంబం ఆదర్శప్రాయంగా అభివృద్ధిచెంది తమ పిల్లలు యోగ్యులు కాగలరని అన్నారు.

మహిళా సేవాసంఘాలు కాలక్షేపానికి వినియోగించే క్లబ్బులుగా తయారు కాగూడదని ఆయన హెచ్చరించారు.

"స్నేహా బాల విజ్ఞాన సమాజం" అనే సంస్థలను రాష్ట్ర స్థాయిలోనేగాక ప్రతి జిల్లా ముఖ్య కేంద్రాలలో నెలకొల్పాలనే అభిప్రాయం ఉన్నదని, అది త్వరలో కార్యరూపం పొందగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ముఖ్యమంత్రిచే వెయ్యి రూపాయల విరాళం

ఆదర్శప్రాయంగా, జాతీయ భావాలతో అభివృద్ధిచెంది, అనేక ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహించిన బందరు మహిళా సేవా మండలికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వెయ్యి రూపాయల విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తమును ఈమధ్య నివీనబుడు శ్రీ ఎన్. టి. రామారావు సమర్పించిన ముఖ్యమంత్రి నిధిమంచి యివ్వబడుతుందని ఆయన వెల్లడించారు.

ప్రారంభంలో శ్రీమతి తురగా సీతారామమ్మ వెంకట్రావ్ స్వాగతం చెబుతూ బందరు రేవు అభివృద్ధివరచి, గుంటూరు వరకు మిక్సెడ్ రైలుమార్గం నెలకొల్పి బందరు పట్టణ పూర్వజౌన్నత్యసాధనకు ముఖ్యమంత్రి పూనుకోవాలని కోరారు.

రాష్ట్రపతి శ్రీ వర్వేవల్లి రాధాకృష్ణ శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్, హైదరాబాదు ఆంధ్ర మహిళాసభ మొదలగువారినుంచి వచ్చిన సందేశములను శ్రీమతి కాసలిపురపు సూర్యకుమారి చదివారు.

కంజార్‌కోట్ - సింధ్ సరిహద్దులో పాక్ కాల్పులు

న్యూఢిల్లీ ఏప్రిల్ 12— కంజార్‌కోట్ సింధ్ సరిహద్దులో వర్దార్ గస్తీ కేంద్రంపై నేటి ఉదయం 11.00 గంటలకు పాకిస్తాన్‌లు కాల్పులు జరిపినట్లు నెటి రాత్రి ఇక్కడకు వర్తమానం చేరింది.

వర్దార్‌గస్తీ వారికి సమీపంలో భారతీయ భూభాగంలో పాకిస్తాన్ సాయుధ కరకట్టలుకూడా కానవచ్చినవని ఇక్కడకు సమాచారం చేరింది.

భద్రతా సంఘానికి ఇండియా లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— భారతదేశానికి చెందిన భూభాగంపై పాకిస్తాన్ కొనసాగిస్తున్న దురాక్రమణ, సైనిక దర్యలను వివరిస్తూ, భారత ప్రభుత్వం, భద్రతాసంఘం అధ్యక్షునికి లేఖ వ్రాసింది. ఈ లేఖను దక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ప్రతినిధి భద్రతాసంఘం అధ్యక్షునికి నిన్న అందజేశారు.

పాకిస్తాన్ సైనికదళాలు భారత భూభాగంలో వున్న గస్తీ కేంద్రాలపై దాడిచేసినవని, భారత భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించి 1960లో జరుపుకున్న ఇండో-పాకిస్తాన్ సరిహద్దుఒప్పందాన్ని ఉల్లంఘించినవని పై లేఖలో పేర్కొన్నారు.

రెండు దేశాల మధ్య ఉద్రిక్తతను పెంచడానికి పాకిస్తాన్ విర్లక్ష్యంగా దురాక్రమణ దర్యలకు తలపడుతున్నదని ఈ లేఖలో తెలియజేశారు.

హైదరాబాద్, ఏప్రిల్ 13—భారత వ్యవసాయ పరిశోధన మండలివారు ప్రథమ దక్షిణప్రాంత మామిడిపండ్ల ప్రదర్శనను మే 19 నుంచి 23 వరకు గోవాలోని పంజింపద్ద ఏర్పాటు చేస్తారు.

"కంజార్ కోటలో నెలకొల్పిన గస్తీ కేంద్రాన్ని ఖాళీచేయాలి"

కచ్ సరిహద్దు విషయంలో కరాచీతో ఎట్టి చర్చకైనా ఇది షరతు కాగలదని ప్రధాని శాస్త్రి ప్రకటన

అధికారుల స్థాయీ సమావేశం జరపాలన్న పాక్ సూచనకు శ్రీ నందా సుముఖత్వం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—

కచ్-సింధు సరిహద్దు వివాదంపై ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధుల మధ్య చర్చలు జరగాలని పాక్ ప్రభుత్వం మొన్న చేసిన ప్రతిపాదనను అంగీకరించడానికి తాము సిద్ధంగా వున్నట్టు కేంద్ర హోం మంత్రి శ్రీ జి. ఎల్. నందా నేడు లోకసభలో ప్రకటించారు.

పాకిస్తాన్‌తో సంప్రతింపులు ప్రారంభించడానికి ముందు అది, భారత భూభాగంలో స్థాపించిన గస్తీ కేంద్రాలను ఖాళీచేయాలని ప్రధాని శాస్త్రి పేర్కొన్నారు.

కచ్-సింధు సరిహద్దులో కంజార్‌కోట ప్రాంతంలో తలెత్తిన సరిహద్దు వివాదాన్ని పరిశీలించే నిమిత్తం మొదట ఉభయదేశాల అధికారుల స్థాయిలోను, తర్వాత మంత్రుల స్థాయిలోను చర్చలు జరగాలని పాకిస్తాన్ ప్రభుత్వం కరాచీలోని భారత హైకమిషనర్‌కు మొన్న పదవ తేదీన చేసిన ప్రతిపాదనను అంగీకరించడానికి భారతప్రభుత్వం సిద్ధంగావున్నదని హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోకసభలో ప్రకటించారు.

గత ఫిబ్రవరి 18 వ తేదీన, మార్చి 11 వ తేదీన భారత ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలనుకూడా పాక్ ప్రభుత్వం అంగీకరించగలదని తాను ఆశిస్తున్నానన్నారు.

తొలుత, శ్రీ నందా ఒక ప్రకటనచేస్తూ, ఏప్రిల్ తొమ్మిదవ తేదీన పాకిస్తాన్ సైనిక దళాలను భారతీయ గస్తీ పోలీసులు త్రిప్పికొట్టిన తర్వాత ఎట్టి సంఘటన జరగలేదని, కాని నేటి ఉదయం రెండు పక్షాలమధ్య కాల్పులు జరిగినవని ఆయన తెలియజేశారు.

వర్దార్ గస్తీ కేంద్రానికిపరిసరప్రాంతంలో కూడా ఉభయ పక్షాల మధ్య చెదురు మదురుగా కాల్పులు జరుగుతున్నవని మన సైనికదళాలు అప్రమత్తంగా వున్నవని, పరిస్థితి పూర్తిగా అదుపులో వున్నదని ఆయన పేర్కొన్నారు.

పాకిస్తాన్ సైనిక దళాలను వినియోగిస్తున్నందుకు, దురాక్రమణ జరిపినందుకు తక్షణంగా ప్రాణ ధన నష్టం కలిగినందుకు పాక్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం తీవ్ర నిరసన తెలిపినట్టు శ్రీ నందా పేర్కొన్నారు.

సరిహద్దులనుంచి సైన్యాన్ని వెంటనే ఉపసంహరించాలని, దాడివల్ల జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని భారత ప్రభుత్వం పాకిస్తాన్‌ను కోరింది.

ప్రమాదకరమైన పరిణామాలకు దారితీసే దర్యలు జరుపుతున్న పాక్ ప్రభుత్వపైకిరిని భద్రతాసంఘం సభ్యులకు, మిత్రదేశాలకు తెలిపినట్టు శ్రీ నందా తన ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ నందా ప్రకటించిన తరువాత సభ్యులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి సమాధానమిస్తూ కంజార్‌కోట వద్ద పాకిస్తాన్ నెలకొల్పిన గస్తీ కేంద్రాలను తిరిగివెళ్లవలసిందిగా భారత ప్రభుత్వం కృత నిశ్చయంతో వున్నదని చెప్పారు.

కచ్ సరిహద్దుకు సంబంధించినంతవరకు ఎట్టి సంప్రతింపులు జరపడానికైనా, ముందుగా పాకిస్తాన్, తాను నెలకొల్పిన గస్తీ కేంద్రాలను ఖాళీ చేయాలని, ఈ వరకుపైన ఇండియా సంప్రతింపులు ప్రారంభించగలదని ప్రధాన మంత్రి ప్రకటించారు.

పాక్ సైనికులు అమెరికా ఆయుధాలను వినియోగించినట్టు కనుగొనబడిందని, ఈ విషయమై భారత ప్రభుత్వం, అమెరికా తో వెంటనే సంప్రతింపులు జరుపుతున్నదని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

ఈ విషయంలో ప్రభుత్వ విధానం స్పష్టంగానే వున్నదని, మన సరిహద్దుల ప్రాదేశిక సమగ్రతను రక్షించడానికి అవసరమైన చర్యలన్నీ తీసుకుంటున్నామని శ్రీ నందా ప్రకటించారు.

కచ్-సింధు సరిహద్దులో జరిగిన పోరాటంలో ఇద్దరు సైనికాధికారులతో సహా 34 మంది పాక్ సైనికులు మరణించారని, మరి నలుగురు పాక్ సైనికులు ఖైదీలుగా పట్టుపడ్డారని ఆయన తెలిపారు.

ఈ సంఘర్షణలో భారతీయ గస్తీపోలీసులు నలుగురు మరణించారని, మరి అయిదుగురు గాయపడ్డారని, పోలీసు డిప్యూటీ కమాండంట్‌తోసహా 19 మంది పోలీసులుకాక ఇంతవరకు తెలియలేదని ప్రకటించారు.

సరిహద్దుల రక్షణకు సైనిక దళాలను ఎందుకు వియమించలేదని శ్రీ హేమ బారువా ప్రశ్నించారు.

శ్రీ నందా సమాధానమిస్తూ సరిహద్దు పోలీసుదళాన్ని సరిహద్దుల రక్షణ కోసమై ఏర్పాటుచేశారని వీరికి సైనికదళాల తోడ్పాటు కూడా వుంటుందని తెలిపారు.

శ్రీ బాగ్రి అడిగిన ప్రశ్నకు హోం మంత్రి సమాధానమిస్తూ, అవసరమైన చర్యలన్నీ గైకొన్నామని, ఇందులో దాచ్యం లేదని చెప్పారు.

తనకు, ఇప్పటి వరకు అందిన సమాచారాన్ని సభవారికి తెలియజేశానని, జరుగనలసిన కార్యక్రమం ప్రకారంగానే జరుగుతున్నదని శ్రీ నందా పేర్కొన్నారు.

మాజీ సైనికుల పునరావాస విధి

లోకసభలో చావన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— మాజీ సైనికుల ప్రయోజనార్థం ఏర్పరచిన పునరావాసవిధి సౌకర్యాలు త్వరలోనే మాజీ సైనికులకు, వారిపై ఆధారపడివున్న వారికి లభించడం ప్రారంభమవగలదని రక్షణమంత్రి వై. బి. చావన్ నిన్న లోకసభలో శ్రీ మనోజ్ హన్స్‌దాకు తెలియజేశారు.

రక్షణ నిధినుంచి లభించిన అయిదుకోట్ల రూపాయలతోను, కేంద్రం ఇచ్చిన ఒక కోటి రూపాయలతోను ఈ నిధిని ఏర్పాటుచేయడం జరిగిందని శ్రీ చావన్ వివరించారు.

మంత్రివర్గ అత్యవసర సంఘ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రియల్ 12 —

కేంద్రమంత్రివర్గ అత్యవసర సంఘం సభ్యులను ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడిక్కడ సమావేశపరచి కచ్ సరిహద్దులో తాజా పరిస్థితిపై చర్చించారు.

లోకసభ సమావేశం ప్రారంభం కావడానికి ముందు మంత్రివర్గ అత్యవసర సంఘం సమావేశం జరిపింది.

నేటి సాయంకాలం ప్రధాన మంత్రి, రక్షణమంత్రితోను, విదేశాంగమంత్రితోను చర్చలు జరపారు.

కచ్-బిహార్ ప్రాంతంలో కూడా పాక్ దురాగతులు అమెరికన్ ఆయుధాలను వినియోగించినట్టు ఒక పార్లమెంటు సభ్యుడు తెలియజేశారు.

పాకిస్తాన్ దురాక్రమణ చర్యలను విదేశాలవారికి విశదీకరించాలని అత్యవసర సంఘం సభ్యులు కోరారు.

కచ్ ప్రాంతంలో విర్దిష్టమైన సైనిక గస్తీ కేంద్రాలను స్థాపించాలని సభ్యులు సూచించారు.

ఈ చర్య ఇంతకు పూర్వమే అమలు జరుపబడుతున్నదని, సరిహద్దులకు సమీపంలో సైనిక గస్తీ కేంద్రాలను స్థాపించగలమని అయన తెలిపారు.

కాశ్మీరును కబళించడం పాకిస్తాన్ లక్ష్యమని, ఇందునిమిత్తం అది విద్రోహచర్యలను ఇటీవల విస్తృతం చేసినవిషయాన్ని గమనించాలని ఈ సభ్యులు చెప్పారు.

హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా శ్రీ కె. నాగేశ్వరరావు నేడు శ్రీ బి. ఎన్ రామన్ నుంచి భార్జీ తీసుకొన్నారు.

"ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు చేయబోదు"

మరమగ్గాలను ప్రవేశపెట్టే సమస్యపై విజయవాడలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఏప్రిల్ 12 —

"కోట్లాది లక్షల మంది జీవనాధారానికి సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం ఉద్రేకంతోను, ఆవేదనతోను అనాలోచితంగా నిర్ణయాలు చేయదు. కేంద్రప్రభుత్వ దృష్ట్యా రాష్ట్రం భావికార్యక్రమాన్ని నిర్ణయిస్తుంది" అని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ చేనేత సప్తాహంసభలో మాట్లాడుతూ మరమగ్గాలను ప్రవేశపెట్టడం గురించి అన్నారు.

కేంద్రం వైఖరిని గమనించి, కేంద్రం యిచ్చే ప్రోత్సాహం దృష్ట్యా రాష్ట్రం తన వైఖరిని నిర్ణయించుకోవాలని, మరమగ్గాలను ప్రవేశపెట్టడం వల్ల ఉత్పన్నం కాగల పరిస్థితినిసమగ్రంగా పరిశీలించిన పిదప ప్రభుత్వం ఏదైనా చర్యలను గైకొనగలదని, అంతేగాక మరమగ్గాలను ప్రవేశపెట్టాలని రాష్ట్రం తనంతట తానుగా తటాహలపడడం లేదని ముఖ్యమంత్రి వివరించారు.

మరమగ్గాల విషయం కేంద్రం, మరికొన్ని రాష్ట్రాలు తీసుకొంటున్న వైఖరిస్పష్టం అంధ్రప్రదేశ్ ఏ దృక్పథం గైకొనాలో ఆలోచించడం జరుగుతోందని, అయితే తొందరపాటు నిర్ణయాలుజరగవని తాను హామీనిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు.

ఇంతకుపూర్వం శ్రీ రమాకాంతరావు మాట్లాడుతూ మర మగ్గాలను ప్రవేశ పెట్టడం వల్ల ఉత్పన్నం కాగల పరిస్థితిని వివరించారు.

మద్రాసు, ఆంధ్ర ప్రదేశ్ చేనేత రంగాలకు సంబంధించినంతవరకు కొంతవరకు ఒకే విధమైన వైఖరిని తీసుకొంటున్నవని, మద్రాసు వైఖరిలో మార్పు వచ్చినట్టు తెలియవచ్చిందని, అయితే అది ఎంతవరకు నిజమో తాను చెప్పలేనని, ముఖ్యమంత్రి అన్నారు.

చేనేత వస్త్రాల ఎగుమతికి ప్రోత్సాహం యివ్వాలని ముఖ్యమంత్రి అన్నారు. విదేశాలలో చీరలకు మంచి గిరాకి వున్నదని పేర్కొన్నారు.

తొలుత ఆంధ్రప్రదేశ్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు శ్రీ రావ్ తి జగన్నాథరావు స్వాగతం చెప్పారు. పిదప రాజమండ్రి నూలు మిల్లు చైర్మన్ శ్రీ రమాకాంతరావు మాట్లాడుతూ మరమగ్గాలను ప్రవేశపెట్టడంపై రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని గురించి వచ్చిన వార్తలను గురించి ఆందోళన వ్యక్తపరుస్తు లక్షలాది చేనేత కార్మికులు జీవనోపాధి కోల్పోగలరని ఎంతో ఆవేదనతో మాట్లాడారు

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరవయ్య మాట్లాడుతూ చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవించే 25, 30 లక్షల మంది ప్రజల సంక్షేమానికి రంగకరమైన చర్యలను ప్రభుత్వం గైకొనదని అన్నారు.

నూలును బ్లాక్ మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నట్టు మంత్రి అంగీకరించారు. నూలు సమస్య పరిష్కారానికి సహకార నూలుమిల్లులను స్థాపించాలని మంత్రి సూచించారు.

ప్రభుత్వ మిచ్చిన ప్రోత్సాహాల పరితంగా 92 శాతం బారికలు పాతకాలంలో చేరి విద్యుత్సమస్యనిస్తున్నారని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ఏప్రిల్ 11 వ తేదీన తెలియజేసినట్టు మదురై వార్త.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నిక వివాదం

వాది తరపున దరఖాస్తు న్యాయమూర్తిచే త్రోసివేత

హైదరాబాద్, ఏప్రిల్ 12— ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నిక వివాదంలో వాది శ్రీ చదలవాడ సుబ్బారావు తరపున ఎన్నికలన్యాయస్థానానికి అందజేసిన ఒక దరఖాస్తును న్యాయమూర్తి శ్రీ శ్రీనివాసాచారి నేడు త్రోసివుచ్చారు.

ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వెల్లడించరాదని ముఖ్యమంత్రి పేర్కొన్న అధికార పత్రాలను కోర్టులో దాఖలుచేయాలని ఆ దరఖాస్తులో పేర్కొన్నారు.

ఈ ఎన్నిక వివాదంలో మొదటిసాక్షి అయిన బి. డి. ఒ. బసిరి తాను విరోధించలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి న్యాయస్థానంలో సాక్ష్యమిస్తూ చెప్పారు కాబట్టి ఆ అధికార పత్రాలకు గల ప్రత్యేక హక్కు అప్రకటనతో పోయినదని వాది తరపు దరఖాస్తులో పేర్కొన్నారు.

ఈ దరఖాస్తును న్యాయమూర్తి త్రోసిపుచ్చుతూ ఏదైనా ఒక పత్రాన్ని గురించి విర్దుష్టంగా ప్రస్తావించినవి వక్కలో దానికిగల ప్రత్యేకత తొలగిపోదని అన్నారు. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వెల్లడించరాదని భావించిన పక్షం మామూలు ప్రకటన వల్ల దాని పూర్వవాదాన్ని విడనాడవక్కరలేదని ఆయన అన్నారు.

ప్రజాశ్రేయస్సు అన్నది అధికప్రాముఖ్యం కలదని, దానికి భంగం కలగరాదని ఆయన చెప్పారు.

ఒకసారి ప్రజాశ్రేయస్సు దృష్ట్యా వెల్లడించరాదని భావించిన పత్రాన్ని పునఃపరిశీలన జరిపిన తర్వాత ఆ పత్రాలను కోర్టులో దాఖలు చేయడం ప్రజాశ్రేయస్సుకు భంగం వాటిల్లదని, దానికి సంబంధించిన అధికార న్యాయస్థానంలో స్పష్టంగా చెప్పినప్పుడు మాత్రమే దానికిగల ప్రత్యేకత పోగలదని న్యాయమూర్తి చెప్పారు.

బసిరిని తాను విరోధించలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన ప్రకటన "మామూలు ప్రకటన" మాత్రమేనని ఆయన అన్నారు.

దరఖాస్తుదారు తరపున శ్రీ పి. వి. చౌదరి, శ్రీ బ్రహ్మానందరెడ్డి తరపున శ్రీ గోపాలకృష్ణమూర్తి హాజరైనారు.

విజయవాడలో టెన్నిస్ స్టేడియం నిర్మాణం

ముఖ్యమంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 12—విజయవాడలో టెన్నిస్ స్టేడియం నిర్మాణానికి స్థానికంగా ప్రాథమిక కృషిజరిగిన పిదప ప్రభుత్వం కొంత సహాయం చేయగలదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి రాత్రి ఇక్కడ జింఖానాక్లబ్ వజ్రోత్సవాల సందర్భంలో నిర్వహించిన టెన్నిస్ డేస్ కప్పు పోటీలు తుది రోజున జరిగిన విందులో మాట్లాడుతూ అన్నారు.

ఇంతకుపూర్వం క్లబ్ కార్యదర్శి శ్రీ వై. ఏ. సుబ్రహ్మణ్యం టెన్నిస్ స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం సహాయాన్ని అర్థించారు.

విజయవాడ పౌరులు వంకల్పించిన పక్షంలో టెన్నిస్ స్టేడియం నిర్మాణం అంత కష్టమైన పనికాదని ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి క్రీడా రంగంపై ప్రభుత్వం సాధారణ విధానాన్ని వివరిస్తూ, ప్రతి జిల్లా కేంద్రంలోను ఒక స్టేడియం, వల్లిక్ హాలు తప్పనిసరిగా వుండాలని సూచించారు.

రాపిల్ నిర్వహించడానికి తాను ప్రతికూలుడనని అయితే క్రీడా కేంద్రం నిర్మాణానికి మాత్రం కలెక్టర్ అధ్వర్యాన నిర్వహించడానికి అనుమతించగలమని అలాంటి నానిని ఏర్పాటు చేసిన పక్షంలో విజయవాడలో ప్రస్తుతం నిర్మాణంలోవున్న స్టేడియం, కొత్తగా టెన్నిస్ స్టేడియం రెండు పూర్తి కాగలవని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లో 37 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న స్టేడియం ఇండియాలోఅందమైనవాటిలోఒకటని ముఖ్యమంత్రి పేర్కొంటూ, ఆంధ్రప్రదేశ్ క్రీడా మండలివారు రాష్ట్రంలో వివిధమైన ఆటలలోనైనా ప్రతిభావంతులైన క్రీడాకారులు లభించినప్పటికి అతనికి పూర్తి ప్రోత్సాహం సహాయం చేసి, విదేశ పర్యటనకు ఏర్పాటుచేసి, అంతర్జాతీయంగా, దేశానికి మనకు కీర్తి ప్రతిష్ఠలను తెచ్చేందుకు కృషిచేయాలని సూచించారు.

గౌతమి నదిలో పడవ ప్రమాదం

మృతుల సంఖ్య 30 కి పెరుగుదల

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాపేశ్వరం, ఏప్రిల్ 13—తూర్పు గోదావరి జిల్లా అమలాపురం సమీపంలో గౌతమి నదిలో నిన్న జరిగిన ప్రమాదంలో మృతుల సంఖ్య 30కి పెరిగినది. నేడు మరి మూడు మృత దేహాలు దొరికినవి.

మృతుల వివరాలు

మృతి చెందినవారి పేర్లు, వివరాలు ఈ క్రింది విధంగా తెలియవచ్చాయి :

1. కొప్పూరి కాంతం (భర్త సత్యం) పెడవర్తి, 2. కొప్పూరి గోవిందు (తండ్రి సూర్యారావు) పెడవర్తి, 3.కొప్పూరి వెంకన్న (తండ్రి అరిశియ్య) పెడవర్తి, 4. కొప్పూరి మంగయ్య (తండ్రి అప్పారావు) పెడవర్తి 5. కొప్పూరి సోములమ్మ (భర్త వెంకన్న) పెడవర్తి, 6. గొడవర్తి రాముడు(భర్త రామన్న) పీడిద, 7. ఎర్రా శేషమ్మ (తండ్రి సూర్యనారాయణ) లొల్ల, 8. యిర్రోతి రామయమ్మ (భర్త అప్పారావు) లింగరాజు పేట, 9. వడాల భ్రమరాంబ (భర్త సూర్యారావు) దుళ్ళ, 10. వానపల్లి సత్యవతి (భర్త కొండలరావు) దాలాంతం, 11. మల్లిడి వీరయమ్మ (భర్త రామకృష్ణారావు) గొల్లల మామిడాడ, 12. చింతా సత్యనారాయణ (తండ్రి సూరయ్య) గొల్లల మామిడాడ 13. చింతా లక్ష్మీకాంతం (భర్త సూరారెడ్డి) గొల్లమామిడాడ, 14. యిర్రోతు సత్యనారాయణ (తండ్రి అప్పారావు) లింగరాజు పేట, 15. పీడిద కామేశ్వరరావు (తండ్రి సత్యనారాయణ) పీడిద, 16 గరగా రత్నం (భర్త సత్తిరాజు) సోమేశ్వరం, 17. అగ్రపు పోలిను (తండ్రి చిన్నయ్య) దుళ్ళ 18. కొప్పూరి లక్ష్మీకాంతం (భర్త పెంకట రెడ్డి) మహేంద్రవాడ, 19. వానపల్లి సూర్యప్రభ (తండ్రి కొండలరావు) దాలాంతం 20. ఆంధ్ర అనంత (తండ్రి భాస్కరరావు) దుళ్ళ, 21. పేరూరి నారాయణమూర్తి (తండ్రి సూరన్న) పీడిద. 22. వంపవ వెంకటరావు (తండ్రి చంద్రరావు) కుయ్యేరు, 23. వంపవ మరిడెమ్మ (భర్త మపలయ్య) కుయ్యేరు, 24 కట్టా సత్తెమ్మ (భర్త వీరన్న) కుయ్యేరు. 25. వంపవ సత్యవతి (భర్త చంద్రరావు) కుయ్యేరు. 26. వంపవ శేషమ్మ (భర్త రామన్న) కుయ్యేరు.

మృతులను తీసుకువెళ్ళడానికి కావలసిన సౌకర్యాలు శ్రీయుతులు ఇ. వీరాస్వామి, సూర్యనారాయణమూర్తి, ఎం. వి. ఎస్. సుబ్బరాజు (టీవీఎస్) కొత్తపేటనుంచివచ్చి, తగిన సహాయ సంపత్తి కలుగచేశారు. బాడవల్లి వాస్తవ్యులు శ్రీ పి. వి. శ్రీనివాసాచార్యులు మృతులు కుటుంబాలకు భోజన సదుపాయాలు కలుగజేశారు.

"పరిపాలనలో గల లోపాలను పెల్లడించాలి"

రైతాంగం ధైర్యసాహసాలతో నాయకత్వం వహించాలని శ్రీ తిమ్మారెడ్డి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 13—

పరిపాలనా నిర్వహణలో ఏవైనా లోపాలుంటే వాటిని బహిర్గతం చేయాలని, ధైర్యసాహసాలతో కూడిన నాయకత్వ గుణాలను పెంపొందించుకోవాలని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి రైతులకు ఉద్బోధించారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడకువచ్చిన యువ రైతుల సమావేశంలో శ్రీ తిమ్మారెడ్డి మాట్లాడుతూ ఆహార ధాన్యాల ఉత్పత్తులను పెంచడానికి అవసరమైనచర్యలు తీసుకోవడం కంటే ఆహార ధాన్యాలను చేకరించడం వల్ల ప్రభుత్వం అస్తి చూపుతున్నదని, వ్యవసాయ రంగాన్ని గురించి తెలియని వాడు కొంతమంది వ్యవసాయ దాడులను నిమర్శిస్తున్నారని చెప్పాడు.

యువకులైన రైతులు వ్యయంగా నాయకత్వం వహించే దృక్పథాన్ని పెంపొందించుకొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవిలో పున్నందువల్ల తాను నిస్సహాయ స్థితిలో వున్నానని, తానుచేసే సూచనలు సిఫారస్సుల రూపంలోనే వుంటున్నవని, ఈ సిఫార్సులను అధికారవర్గంలో వున్నవాడు ఆమోదించవలసివున్నదని శ్రీ తిమ్మారెడ్డి పేర్కొన్నారు.

ఇటీవల అయన ఒక ఉదాహరణచెబుతూ రైతులకు అవసరమైన ఎరువులను అందనాయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని, ఈ విషయంలో అధికారంలో వున్నవాడు అసలు పట్టించుకోనడమే లేదని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయోత్పత్తుల అంచనాలు అబద్ధాల పుట్ట

వ్యవసాయోత్పత్తులు పెరగడం లేదని చెప్పేవారికి ఏదో ఒకటి చెప్పాలని, వ్యవసాయోత్పత్తులకు సంబంధించిన అంచనాలన్నీ "అబద్ధాల పుట్ట"లని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

పాకిస్తాన్, ఇండియాల మధ్య ఒక వైపు కాల్పులు జరుగుతుండగా, మరొక వైపున ఆహార ధాన్యాల కోసం పాకిస్తాన్‌ను అభ్యర్థించడం సిగ్గుచేటని చెప్పారు.

ప్రభుత్వం కంబోజు కింద నిర్వహించబడుతున్న సహకార సంఘాల వంటి అనేక సంస్థలలో అనేక అక్రమాలు జరుగుతున్నవన్నారు.

అధికారులు దూరాలోచిస్తున్న పీటి పరకాల పథకాలు పాత వద్దతులోనేగాక, కొరపాట్లు కూడా కలవని కనుగొనబడినట్లు ఆయన తెలిపారు.

ఈ పథకాలు సవరించబడేటట్లు చేయడానికి రైతులు ధైర్యంతో ముందుకు రావాలని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు. నీటి పరకాల పథకాలను సవరించడానికి ప్రభుత్వం తగు చర్యలు గైకొనాలని కోరారు.

పరిపాలనలో గల లోపాలను ఎత్తిచూపడానికి రాజకీయ నాయకులకు సహనం గాని లేక సాహసం గాని ఈ రెండింటిలో ఏదీ లేదని ఆయన విమర్శించారు, అందుచేత పరిపాలనలోగల లోపాలను రైతులే బహిర్గతం చేయాలని, ఇది వారి విద్యుక్తధర్మమని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

విద్యుచ్ఛక్తి వృథా చేయబడుతున్నదని, కొత్త సంబంధాలను మంజూరు చేసేటప్పుడు ప్రభుత్వం ఒకటికి రెండుసార్లు ఆలోచించడం సముచితమని, వ్యవసాయ రంగంలో విద్యుచ్ఛక్తి వాడకాన్ని విస్తృతం జేయాలని, కొత్త పనిమూ కిరోసిన్లకు లైసెన్సులు మంజూరు చేయరాదని ఆయన సూచించారు.

1960లో వివిధ జిల్లాలలో ప్రభుత్వం డీజెల్ ఇంజన్లను విక్రయించడం అనుచితమని ఆయన విమర్శించారు. ఈ ఇంజన్లు విద్యుత్తు ఉత్పత్తికి ఉపయోగపడగలవని అన్నారు.

వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన వాతావరణాన్ని సృష్టించడానికి ప్రతిజిల్లాలోను అరడజను మంది యువకులైన, బలిష్ఠులైన రైతులు కావలసినవని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులు శ్రీ బి. ఓబులరెడ్డి మాట్లాడుతూ దేశంలోని రైతుల సంక్షేమానికి తీవ్రకృషి చేసిన వ్యక్తి శ్రీ మహబూబ్‌నగర్ దేశముఖ్‌కు శ్రద్ధాంజలి ఘటించాడు.

విద్యా రంగంలోను, పరిపాలన వ్యవస్థలోను గల లోపాలను శ్రీ ఓబులరెడ్డి విమర్శించాడు.

పచ్చే ఏటికి 900 కోట్ల మేరకు ఎగుమతులు

—వాణిజ్య సంస్థ నిర్ణయం

కలకత్తా, ఏప్రిల్ 13—

1965-66 సంవత్సరం

కాకినాడలో సాహిత్య సంఘం 88 వ వార్షికోత్సవం

శ్రీ సత్యనారాయణమూర్తి అధ్యక్షతన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఏప్రిల్ 13— స్థానిక సాహిత్య సంఘం 88వ వార్షికోత్సవం శ్రీ రేపాకి సత్యనారాయణమూర్తి అధ్యక్షతన ఇటీవల జరిగింది. సంఘం అధ్యక్షుడు శ్రీ వైద వెంకటనారాయణ పలికులకు స్వాగతంచెప్పి శ్రీ సత్యనారాయణమూర్తిని పరిచయం చేశారు.

శ్రీ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ సంఘం సాంస్కృతిక, సాహిత్యరంగాలలో ప్రముఖ పాత్ర వహించిందని, దీని సభ్యులు గౌరవప్రతిష్ఠ, పార్లమెంటుకు ఎన్నికయారని అన్నారు. ప్రజల సంఘటిత శక్తితో విదేశ దురాక్రమణనుంచి మాతృదేశాన్ని రక్షించాలని శ్రీ రమణ అన్నారు. శ్రీ దాసరి సూర్యనారాయణమూర్తి సంఘం ఎలా అభివృద్ధి చెందిందో వివరించారు.

పిఠాపురంలో జరిగిన బిలియర్డ్సు పోటీలో గెలుపొందిన డాక్టర్ గోపాలకృష్ణకు వన్నా చించారు. అటల పోటీలలో గెలుపొందిన సభ్యులకు శ్రీ సత్యనారాయణమూర్తి బహుమతి ప్రదానం కావించారు.

కాకినాడ మహిళా క్లబ్ వార్షికోత్సవం

శ్రీమతి వివేకానందదేవి అధ్యక్షతన నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఏప్రిల్ 13—స్థానికమహిళా రిక్రియేషన్ క్లబ్ 51వ వార్షికోత్సవం శ్రీమతి వివేకానందదేవి అధ్యక్షతన మొన్న జరిగింది. సభ్యులకు ఆటల పోటీలను నిర్వహించారు. కార్యదర్శిని శ్రీమతి చాముండి అనందరావు పలికులకు స్వాగతం చెప్పారు. వార్షిక వివేదికను చదివారు.

శ్రీమతి వివేకానందదేవి ప్రస్తుత పరిస్థితులలో మహిళల బాధ్యతలను వివరించారు. విరామసమయాలలో మహిళలు సాంఘికసేవ చేయాలని ఆమె అన్నారు. శ్రీమతి సుబ్బారావు వందనసమర్పణ చేశారు. సినోవ ప్రదర్శనలు జరిగాయి.

సంద్యాలలో అగ్ని ప్రమాదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సంద్యాల, ఏప్రిల్ 13—తొమ్మిదవ తేదీ రాత్రి గుడిపాటిగడ్డ పేటలో అగ్నిప్రమాదం సంభవించింది. ఒక పెద్దపాక తగులబడి పోయింది. ఇందులో ఆరు కుటుంబాలవారు నివసిస్తున్నారు. నష్టం సుమారు 2,000.

అదేరోజు నగరి రైల్వేస్టేషన్ ప్రాంతాన గల తర్పిడగ్గర ఒక గడ్డివాము దగ్ధమైపోయినది. అగ్నిమాపకదళంవారు మంటలను ఆరుపుటకై తెచ్చారు. వరుసగా రెండు మూడు రోజులనుంచి ఇక్కడ అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

రమణక్కపేట

రమణక్కపేట, ఏప్రిల్ 13— నూజివీడు తాలూకా రమణక్కపేటలో ఎనిమిదవ తేదీ సాయంత్రం అయిదు ఇండ్లు పరశురామప్రీతి అయ్యాయి. గ్రామ యువకులు సాహసించి సకాలంలో అతి కష్టంపై మంటలను అదుపులోకి తెచ్చారు. గ్రామ సర్పంచ్ శ్రీ పోగుల శంకరరావు, గ్రామాధికారి శ్రీ అమిరిసెట్టి సత్యనారాయణ యువకులను ఉత్సాహపరచి మంటలు ముందుకుపోకుండా శ్రద్ధ వహించారు. శ్రీ లొనగంపాటి మగుణరావు మండుతున్న ఇంటిపైకిఅర్ధరాత్రికి ఎక్కి గాలి నివ్వటం కొన్నదు. అయితే, ఏదైనప్రమాదంలేక సమయాలు అయిదు వేల రూపాయల నష్టం అంచనా వేస్తున్నారు. గ్రామస్థులు అగ్నిబాధితులకు అన్న విధాలా సహాయపడుతున్నారు.

మల్లవరం-మావుళ్ళపల్లి గ్రంథాలయ వార్షికోత్సవం

అద్దతీగల, ఏప్రిల్ 13—తూర్పు గోదావరి జిల్లా అద్దతీగల సమితికి చెందిన మల్లవరం-మావుళ్ళపల్లి లో ఇటీవల శ్రీ రామరాజ గ్రంథాలయ తృతీయ వార్షికోత్సవం అద్దతీగల పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పడాల వీర్రాజు అధ్యక్షతన జరిగింది. వి. డి. ఓ శ్రీ బి. వెంకట్రాజు, ఎస్. ఇ. ఓ శ్రీ బి. ఘోష్, వి. రామణరావు, అహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ రాజ మదుసీటి జగన్నాథదేవ్ మాట్లాడారు.

శ్రీ అనంత వీర్రాజు అధ్యక్షతన రాత్రి బహిరంగసభ జరిగింది. గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు శ్రీ కూనమంతు సత్యనారాయణ బ్లాక్ స్కూళ్ళ డిప్యూటీ ఇన్స్పెక్టర్ శ్రీ జగిసేటి సూర్యనారాయణ సభలో మాట్లాడారు.

విశాఖపట్నం జిల్లా ప్రోగ్రెస్ అసోసియేట్ల సంఘం ఏర్పాటు

గంపరాయి, ఏప్రిల్ 13—కాకినాడ జిల్లా ప్రోగ్రెస్ అసోసియేట్ల సంఘాన్ని ఇటీవల ఏర్పరచారు. ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శ్రీ ప్రేమావాసరావు అధ్యక్షులు. శ్రీ రామారావు ఉపాధ్యక్షులు. శ్రీ రాధాకృష్ణమూర్తి కార్యదర్శి. శ్రీ యాకులు సుబ్బారావు కృష్ణమూర్తి రాజు, రామారావు, రామచంద్రమూర్తి, రామరాజు సభ్యులు.

నిడదవోలు మున్సిపాలిటీ

వన్నులు నూరుపాళ్ల వసూలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిడదవోలు, ఏప్రిల్ 13—నిడదవోలు మునిసిపాలిటీలో ఈ సంవత్సరం నూటికి నూరుపాళ్లు పన్నులు వసూలు చేసిన సందర్భంలో కార్యదర్శి శ్రీ సి. ఎస్. రాజశేఖరన్ తగు సహకారాన్ని అందజేసిన పన్ను చెల్లింపుదారులకు, పురప్రముఖులకు, వసూలుచేసిన సిబ్బందికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

విజయనగరంలో 69 శాతం

విజయనగరం, ఏప్రిల్ 13— విజయనగరం పురపాలక సంఘం వారు 1964-65 సంవత్సరానికి 99 శాతం పన్నులు వసూలు చేశారు. స్పెషల్ ఆఫీసర్ వయ్యదు హనేన్ రెవిన్యూ ఆఫీసర్, ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు అందరు సమష్టి కృషి వల్ల ఈ విజయం సంపాదించారు. ప్రజలు మనస్ఫూర్తిగానే పన్నులు చెల్లించారు.

రమణక్కపేట

రమణక్కపేట, ఏప్రిల్ 13— నూజివీడు పంచాయతీ సమితి రమణక్కపేట గ్రామంలో 1964-65 కి నూటికి నూరుపాళ్ళు పన్నులు వసూలుచేసినట్లు సర్పంచ్ డాక్టర్ పోగుల శంకరరావు తెలియజేశారు.

అమృతలూరు

అమృతలూరు, ఏప్రిల్ 13—గుంటూరు జిల్లా తెనాలి తాలూకా అమృతలూరు గ్రామ పంచాయతీ 1964-65 సంవత్సరం పన్నులను నిబ్బంది సహకారంతో నూటికి నూరుపాళ్ళు వసూలుచేసినట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ వి. నాగేశ్వరరావు తెలియజేశారు.

డ్రాయింగ్ మాస్టర్లకు ఎస్.ఎస్.ఎల్.సి.

మినహాయింపునివలెనని కర్నూలు సమావేశంలో తీర్మానం

కడప, ఏప్రిల్ 13— కర్నూలు జిల్లా చిత్రలేఖనోపాధ్యాయుల సమావేశం ఇటీవల శ్రీ వి. మోనయ్య అధ్యక్షతన జరిగింది. రాయలసీమ జోన్ ఉపాధ్యాయ పరిషత్ అర్గనైజర్ శ్రీ పి. ఊటంగరావు ఉపన్యసించారు. త్వరలో జిల్లా మహాసభ జరపడానికి శ్రీ కె. ఆర్. ఆర్. అధ్యక్షులుగా సమావేశంలో ఎన్నుకున్నారు. కార్యదర్శి శ్రీ స్వామినాథన్ నివేదిక చదివారు.

స్పెషలిస్టు ఉపాధ్యాయులలో కూడా మూడవవంతు సెలక్షన్‌గ్రేడు ఏర్పాటుచేయాలని, ఎస్. ఎస్. ఎల్. సి. విద్యాయోగ్యతను డ్రాయింగ్ మాస్టర్లకు మినహాయించాలని, నతి సంవత్సరం టి. టి. సి. కోర్సు ఏర్పాటుచేసి, ఉపకారవేతనం ఇవ్వాలని సమావేశంలో తీర్మానించారు.

ఆయుర్వేద ఆస్పత్రి

పొట్లపూడిలో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, ఏప్రిల్ 13— పొట్లపూడి గ్రామంలో గ్రామీణ ఆయుర్వేద ఆస్పత్రి ఇటీవల శ్రీ అవం వెంకటరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. పొట్లపూడిలోని ప్రాథమిక పాఠశాల భవనానికి ఇటీవల నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనాన్ని అరు ఎకరాల భూమిని శ్రీమతి ఇంతుపూడి బుజ్జమ్మ దానం చేశారు. ఈ భూమిపై వచ్చిన ఆదాయాన్ని ఆస్పత్రి నిర్వహణకు వినియోగిస్తారు.

శ్రీమతి బుజ్జమ్మ భర్త వ్యవసాయ వెంకటరెడ్డి చిత్రాన్ని శ్రీ శక్తవత్సలరెడ్డి ఆవిష్కరించారు. రైతులలో దళిత పేద వర్గాల మధ్య స్నేహం పూర్వకమైన సంబంధాలుండాలని శ్రీ వెంకటరెడ్డి వారికి విజ్ఞప్తి చేశారు. శ్రీ యాకులు చంద్రారెడ్డి, గోపాల కృష్ణయ్య, కృష్ణారెడ్డికూడా ఉపన్యసించారు. వి. డి. ఓ శ్రీ ఎస్. యసదీ వందన సమర్పణ చేశారు.

తెనాలిలో

తెనాలి, ఏప్రిల్ 13.రఘురత్న ఆయుర్వేద ఆస్పత్రి ఇక్కడ శ్రీ రెడ్డెమ్మ చౌదరి ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ నరసింహం మాట్లాడుతూ ఆయుర్వేద చికిత్స రోగులకు శాశ్వత పరిష్కారమనుకున్నారు. తమ వైద్య విధానమే గొప్పదంటూ అల్లోపతి, ఆయుర్వేద, హోమియోపతి వైద్యులుపరస్పరం కలహించుకొనరాదని శ్రీ గోపాలకృష్ణమూర్తి అన్నారు. ఈ మూడు విధానాలను సమైక్యపరచాలని, వైద్యశాస్త్రంలో తమకు సర్వజ్ఞత్వం ఉన్నదనే అహంకారం వైద్యులకు కూడదని ఆయన అన్నారు. డాక్టర్ ఓబిరెడ్డి, డాక్టర్ రమణయ్య, శ్రీ ఆంజనేయులుకూడా ఉపన్యసించారు. శ్రీ ఎల్. ఎన్. రెడ్డి వందన సమర్పణ చేశారు.

పాలకొల్లు మునిసిపాలిటీలో పన్నులు పూర్తిగా వసూలు

పాలకొల్లు, ఏప్రిల్ 13—స్థానిక మునిసిపాలిటీలో 1964-65 సంవత్సరానికి పన్నులు పూర్తిగా వసూలయినాయి. గత ఏడు సంవత్సరాలనుంచీ కూడా ప్రతి సంవత్సరం బకాయిలేకుండా పన్నులు పూర్తిగా వసూలు అవుతున్నాయి.

కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరం

కోరుకొండ సమితిలో విజయవంతంగా నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కోరుకొండ, ఏప్రిల్ 13— కోరుకొండ పంచాయతీ సమితికి చెందిన గుమ్మళ్ళదొడ్డిలో ఇటీవలకోరుకొండప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యాన "కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సా శిబిరం" డాక్టర్ పాకెల్ల సీతారామయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం జరిగిన సభకు పంచాయతీ అధ్యక్షులు శ్రీ బీశెట్టి బాపయ్య అధ్యక్షత వహించారు జిల్లా కుటుంబ నియంత్రణ ప్రచార అధికారి శ్రీ రావుల శ్రీరామ చంద్రమూర్తి మాట్లాడారు. శ్రీయుతులు శ్రీపాద వెంకట సోమయాజులు, వనమిండ్ర ఖాన్, శ్రీ మతి పి. దీనమ్మ, శ్రీమతి పీపివల్లి విజయరాకేందువల్లి శ్రీ కొర్లపాటి దశరథరామయ్య ప్రభృతులు కుటుంబ నియంత్రణావశ్యకతను వివరిస్తూ "వాసెక్టమీ" చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేంద్రంలో సుమారు 15 "వాసెక్టమీ" ఆపరేషనులు చేశారు.

నరసింహపురం

కోరుకొండ పంచాయతీ సమితికి చెందిన నరసింహపురం గ్రామంలో కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యాన "కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స" శిబిరం ఇటీవల నిర్వహించబడింది. ఈ సందర్భంలో జరిగిన సభకు పంచాయతీ అధ్యక్షులు శ్రీ వెలిచేటి సూర్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. బి. డి. ఓ. శ్రీ ఎం. బ్రహ్మానందరావు, శ్రీపాద వెంకట సోమయాజులు, వనమిండ్ర ఖాన్, శ్రీ రాపూ శ్రీ రామచంద్రమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

డాక్టర్ పాకెల్ల సీతారామయ్య తమ సిబ్బంది సహకారంతో 11 వాసెక్టమీ ఆపరేషన్లు చేశారు.

చిట్టెల

తిరువూరు, ఏప్రిల్13—తిరువూరు సమితిలోని చిట్టెల గ్రామంలో ఇటీవల జరిగిన కుటుంబ నియంత్రణ శిక్షణ కేంద్రానికి శ్రీ వేణుగోపాలకృష్ణమూర్తి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వెంకటప్పయ్య అధ్యక్షత వహించారు. శ్రీ బుచ్చయ్య జాతీయ జండాను ఎగురవేశారు.

డాక్టర్ వెంకటేశ్వరరావు మొదలైనవారు కుటుంబ నియంత్రణ ఆవశ్యకతల ప్రాధాన్యతను గురించి వివరించారు. శ్రీ రామకృష్ణయ్య, శ్రీ సుబ్బారావుకూడా ఉపన్యసించారు. అనేకమందికి వాసెక్టమీ ఆపరేషన్లు చేశారు. కుటుంబ నియంత్రణ ప్రదర్శన ఫిల్మ్‌ల ప్రదర్శనలనుకూడా ఏర్పాటుచేశారు.

శిక్షణ పొందినవారికి సమితి అధ్యక్షులు శ్రీ రామచంద్రరావు పర్టిఫికెట్లు నిచ్చారు. శ్రీ రామప్పలు వందన సమర్పణ చేశారు.

చిమ్మిపుడిలో గ్రామ సహాయక శిక్షణ శిబిరం నిర్వహణ

ఖమ్మం, ఏప్రిల్ 13— తిర్మలాయపాలెం పంచాయతీ సమితి అధ్వర్యాన చిమ్మిపుడి గ్రామంలో గ్రామ సహాయక శిక్షణ శిబిరం ఇటీవల మూడు రోజులపాటు జరుపబడింది. సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. భువనసుందర్ రెడ్డి ప్రారంభించారు. వి. డి. ఓ. శ్రీ కె. జగన్నాథరెడ్డి ఉపన్యసించారు. శ్రీ ముదుం బరంగాబాయ్యలు వందన సమర్పణతో శిబిర కార్యక్రమాలు ముగిశాయి.

వలకలుగొట్లపల్లి

అళ్ళగడ్డ ఏప్రిల్ 12— మల్లారెడ్డి వేదవగర్ పంచాయతీ సమితి అధ్వర్యాన ఇటీవల వలకలగొట్లపల్లి గ్రామంలో గ్రామ సహాయక శిక్షణ శిబిర కేంద్రాన్ని వి. డి. ఓ. శ్రీ బైరెడ్డి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. సభకు సమితి అధ్యక్షులు శ్రీ జి. ఎల్. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. అళ్ళగడ్డ తాలూకా సహకార భూమి తనఖా బ్యాంకి అధ్యక్షులు డాక్టర్ కె. ఆర్. వెంకట్రాదిరావు, ఎం. వి. నగర్ సమితి ఉపాధ్యక్షులు శ్రీ పిహెచ్. ఈశ్వర రెడ్డి, కెట్టి పీట పంచాయతీ అధ్యక్షులుశ్రీరామిరెడ్డి సమితి. విస్తరణాధికార్లు శ్రీ రాధాకృష్ణమూర్తి, జడీర్ రామిరెడ్డి, కృష్ణమూర్తి మొదలగువారు సభలో ఉపన్యసించారు. స్థానిక పంచాయతీ అధ్యక్షులు శ్రీ జి. నరసింహారెడ్డి నిందు ఏర్పాటు చేశారు.

గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

గలజరగుళ్ల గ్రామంలో నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, ఏప్రిల్ 13— బేస్తవారపేట పంచాయతీసమితి అధ్వర్యాన గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం ఇటీవల మూడు రోజులపాటు గలజరగుళ్ళ గ్రామంలో నిర్వహించబడినది. శ్రీ జి. సిద్దారెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. సమితి అధ్యక్షులు శ్రీ సి. వెంకయ్య అధ్యక్షత వహించారు. వి. డి. ఓ. శ్రీ కె. ఆర్. వెంకటాచారి, ఎం. వి. నగర్ సమితి ఉపాధ్యక్షులు శ్రీ పిహెచ్. ఈశ్వర రెడ్డి, కెట్టి పీట పంచాయతీ అధ్యక్షులుశ్రీరామిరెడ్డి సమితి. విస్తరణాధికార్లు శ్రీ రాధాకృష్ణమూర్తి, జడీర్ రామిరెడ్డి, కృష్ణమూర్తి మొదలగువారు సభలో ఉపన్యసించారు. స్థానిక పంచాయతీ అధ్యక్షులు శ్రీ జి. నరసింహారెడ్డి నిందు ఏర్పాటు చేశారు.

కుటుంబ నియంత్రణ శిబిరం

కుటుంబ నియంత్రణ శిక్షణశిబిరం గలజరగుళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభింపబడినది. ఆరోగ్యకేంద్రానికిస్థలం ఉచితంగా ఇచ్చినశ్రీ జి.సిద్దారెడ్డి.శిక్షణ శిబిరం ప్రారంభోత్సవం చేశారు. డాక్టర్ ఎన్. నారాయణస్వామి నియంత్రణను గురించి గ్రామములోవిరివిగాప్రచారమొనర్చారు. శిక్షణ శిబిరోత్సవ శిబిరనిర్వాహకులు డాక్టర్ నారాయణ

పీలువరంలో మొన్న శ్రీ తాడిమళ్ళ జగన్నాథస్వామి వ్రాసిన "కళోపనిషత్తు" అనే గ్రంథం ఆవిష్కరణ సభలో జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎల్. శివరాల ఉపన్యసిస్తున్నప్పటి చిత్రం. ఫొటోలో రచయిత, గ్రంథావిష్కరణ గావించిన జిల్లాజడ్జి శ్రీ కె. వెంకటేశ్వరరావు, తదితరులు కలరు

నెల్లూరులో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

జిల్లా కలెక్టర్ అధ్యక్షతన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, ఏప్రిల్ 13—ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఇటీవల జిల్లాకలెక్టర్ శ్రీ బాబజీ కుమార్ అధ్యక్షతన జరిగింది. అయన తన అధ్యక్షోపన్యాసంలో అంటువ్యాధులు సోకకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని విజ్ఞప్తిచేశారు. మురికివాడలలో నివసించే వారికి అంటువ్యాధులు పోకే అవకాశం ఎక్కువఉన్నది కాబట్టి, ప్రజారోగ్య శాఖవారు అక్కడ పరిరక్షణ వహించాలన్నారు.

జిల్లాలో 70 శాతం జనాభాకు మసూచి నిరోధక టీకాలువేసినట్లు జిల్లా ఆరోగ్యాధికారి డాక్టర్ శేషాద్రిరెడ్డి తన నివేదికలో వివరించారు శ్రీమతివిజయంతిదేవి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం కాపాడడానికి ప్రజలలో విచయపరిజ్ఞానం ఉండాలన్నారు. టీకాలు వేయించుకొనడాన్ని నిర్బంధంచేస్తూ చట్టాన్ని తయారుచేయాలని ఆమె సూచించారు.

శ్రీ అర్. ఎల్. రెడ్డి, శ్రీ వెంకటప్పయ్య కూడా ఉపన్యసించారు. ఫిల్మ్ ప్రదర్శన జరిగింది.

తెనాలిలో ఫిలిం ఫాన్స్ అసోసియేషన్

విజయవాడ, ఏప్రిల్ 13— ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్, అసోసియేషన్‌కు అనుబంధంగా ఇటీవల తెనాలిలో ఈ క్రింది కార్యవర్గంతో ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ ఏర్పడినట్లు రాష్ట్ర అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తుర్లపాటి కుటుంబరావు తెలియజేశారు: అధ్యక్షులు: శ్రీ బొట్టూరి నాగేశ్వరరావు, కార్యదర్శి: శ్రీ ఎమ్. డి. ప్రసాదరావు. సహాయకార్యదర్శి: శ్రీ కొల్లా ధర్మకుమార్. మరికొందరు కార్యవర్గసభ్యులు. ప్రారంభ సమావేశంలో రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి. కృష్ణమోహన్ పాల్గొన్నారు.

పాలకొల్లులో సూర్యటెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ రజతోత్సవం

పాలకొల్లు, ఏప్రిల్13—స్థానిక సూర్యటెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ రజతోత్సవాలు ఈ నెల 18వ తేదీన జరుగుతాయి. జిల్లా విద్యాధికారి శ్రీ పల్లిభద్రనవరావు అధ్యక్షత వహిస్తారు. టెక్నికల్ ఎగ్జామినేషన్ బోర్డు అధ్యక్షులు శ్రీ గణపాత్ర ప్రారంభోత్సవం జరుపుతారు. అసెంబ్లీ సభ్యులు శ్రీ సత్యనారాయణమూర్తి బహుమతి ప్రదానం కావిస్తారు. నరసాపురం కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ రామారావు సావనీర్‌ను ఆవిష్కరిస్తారు.

పెద్దాపురంలో శ్రీ ఎస్. వి. సూర్యప్రకాశరావు మృతి

పెద్దాపురం, ఏప్రిల్ 13—ప్రముఖ బోకు వర్తకులు, పట్టణ కిరాణా వర్తక సంఘాధ్యక్షులు, పురపాలక సంఘం సభ్యులు శ్రీ మువ్వల సోమరాజు, వీర్రాజు మెమోరియల్ టోర్నమెంట్స్ కమిటీ అధ్యక్షులు అయిన శ్రీ శ్రీరాం వెంకట సూర్యప్రకాశరావు తొమ్మిదవ తేదీ రాత్రి తమ 49 వ ఏట హఠాత్తు గా మృతి చెందారు. వీరి మృతికి పామరులకు సూచకంగా పట్టణంలోగల వ్యాపార సంస్థలు, బట్టల దుకాణాలు, కిరాణా అంగళ్ళు మూసివేశారు.

వరంగల్లు, ఏప్రిల్ 13— రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వరంగల్లు జిల్లాశాఖ వార్షిక సమావేశం ఇటీవల హన్మకొండలో జరిగింది. 1965-66కు ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు: శ్రీ రామసుబ్బారావు అధ్యక్షులు, శ్రీ ఇమ్మానుయేల్, వీరయ్య, ఉపాధ్యక్షులు. శ్రీ రామరెడ్డి కార్యదర్శి శ్రీ వెంకటేశ్వరరావు పరూక్ అలి సంయుక్త కార్యదర్శులు. శ్రీ రాధాకృష్ణమూర్తి ఆర్థిక కార్యదర్శి. శ్రీయుతులు యాదగిరిరెడ్డి. రామానుజాచారి, బి. ఎల్. ఎన్, రాజు అర్థిక సంఘ సభ్యులు.

స్వామి పురపుంజు శస్త్రచికిత్సలు చేశారు. సాయంత్రం సమితి అధ్యక్షులు శ్రీ దస్సిరి వెంగయ్య అధ్యక్షతన బహిరంగ సభ జరుపబడింది. రిటైర్డు వస్త్రగ్రాన్ మేనేజర్, లెఫ్టినెంట్ ఎన్ వెంకటస్వామినాయుడు కుటుంబ నియంత్రణ అవశ్యకత వివరించారు. శ్రీ కృష్ణారెడ్డి వందనసమర్పణ గావించారు. వినోద కార్యక్రమంతో సభ జయప్రదంగా ముగిసింది.

బందరులో తపాలా ఉద్యోగులసమావేశం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఏప్రిల్ 13— అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం క్లాస్ మూడు బందరు శాఖ ఎనిమిదవ వార్షిక సమావేశం శ్రీ సుబ్బాయశాస్త్రి అధ్యక్షతన ఇటీవల జరిగింది. సీనియర్ సూపరింటెండెంట్ శ్రీ ఎం. ఎ. హాది ప్రారంభోత్సవం చేశారు.

తంతి తపాలా ఉద్యోగుల జాతీయ ఫెడరేషనుకార్యదర్శులు శ్రీ ఆంజనేయులు ఉపన్యసించారు. ప్రభుత్వోద్యోగులలో భారత ప్రభుత్వానికి సమ్మతం లేదన్నారు. సంయుక్త సలహా సంఘాన్ని, మధ్యవర్తిత్వ సంఘాన్ని ఏర్పరచవలసిన అవశ్యకతను అయన వివరించారు. జీవన ప్రమాణం పెరిగింది గాబట్టి ఉద్యోగుల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచాలన్నారుకేంద్రప్రభుత్వంతమదిమాంద్యతనంగీకరించకపోతే ఉద్యోగుల సంఘ ఆందోళన కార్యక్రమాన్ని నేవట్టగలదని అన్నారు.

శ్రీ పురుషోత్తంరాజు, శ్రీ బాబూ హుసేన్‌కూడా ఉపన్యసించారు. కార్యదర్శి శ్రీ లక్ష్మీనారాయణ వార్షిక వివేదికను చదివారు ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. శ్రీ సుబ్బాయశాస్త్రి అధ్యక్షులు బందరు పోస్టుమాస్టర్. గుడివాడ సబ్ పోస్టుమాస్టర్ ఎస్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీ దేవయ్య రాజు ఉపాధ్యక్షులు. శ్రీ లక్ష్మీనారాయణ కార్యదర్శి. శ్రీ సుబ్బారావు. శ్రీ షేక్ వన్నే సాహెబ్ సహాయ కార్యదర్శులు శ్రీ వెంకటరావు కార్యనిర్వాహక కార్యదర్శి. శ్రీ అబ్బులిరజాక్ కోశాధ్యక్షులు. శ్రీ ప్రభాకరరావు సహాయ కోశాధ్యక్షులు. మరి తొమ్మిదిమంది సభ్యులు. శ్రీ లక్ష్మీ నారాయణ వందన సమర్పణ చేశారు:

భూమి శిస్తు బకాయిలు త్వరగా వసూలు

అవుతున్నట్టు తాడేపల్లిగూడెంలో శ్రీ ఎమ్. టి. రాజు వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 13—రెవిన్యూ బోర్డు సభ్యులు శ్రీ ఎమ్. టి. రాజు మొన్న ఇక్కడ పబ్లిక్‌లెట్టర్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, తదితర అధికారులతో సమావేశం జరిపారు. భూమిశిస్తు బకాయిలు త్వరగా వసూలు అవుతున్నాయని శ్రీ రాజు విలేకరులకు చెప్పారు. దాన్యాసాగు పరిస్థితులు బాగా ఉన్నాయన్నారు. వివియోగదారులు గోధుమలు, పంచదార మొదలైన వాటిని కొనుగోలు చేయడానికి ఆసమతిలోసం వారికి ఏలూరు రప్పించే బసులు వాటికి తాళిద్దాన్లే సర్దిట్లగిస్తే బాగుంటుందని శ్రీ రాజు జిల్లా కలెక్టర్ శ్రీ శివరామ్‌కు సూచించారు.

అక్కడక్కడ దాన్యంనుంచి ఉప్పుకు బియ్యం తయారుచేయడాన్ని ప్రభుత్వం నిషేధించిందని శ్రీ శివరామ్ విలేకరులకు చెప్పారు. జిల్లా వెలుపలి ప్రాంతాలకు దాన్య దాన్యం మాత్రమే ఎగుమతి అవుతున్నదని అన్నారు.

దగ్గరి మార్గంలో మావిడిపండ్లరవాణా

రైల్వేవారికి విజ్ఞాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, ఏప్రిల్ 13— స్థానికమేనగో మర్చెంట్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం సుజాన్‌ముక్కు వెంకాజీరావు అధ్యక్షతన ఇటీవల జరిగింది. సమావేశంలో తమ సంఘానికి అధ్యక్షులుగా శ్రీ సుజాన్‌ముక్కు వెంకాజీరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ జామాబత్తుల కార్యదర్శిగా శ్రీ మక్కువ రాంను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

రైల్వే రవాణాలో మామిడి, ఇతర పండ్ల బుట్టలు పరయిన వేళకు గమ్యస్థానం చేరక పుష్కల అపార నష్టాలకు వ్యాపారస్థులు లోనవుతున్నారని, పైగా రైల్వేవారు అప్ పార్సిల్ రేటు విధించారని, రైల్వేశాఖవారు పెట్టిన ఈ అధిక వార్షిని తొలగించవలసిన, పండ్ల బుట్టలు బుక్ అయిన స్టేషన్‌నుంచి ఎప్పటికప్పుడు దగ్గరి మార్గంలో గమ్యస్థానం చేరయిన వేళకు చేర్చేటట్టు చేయవలెనని కోరుతూ సమావేశంలో తీర్మానించారు.

శ్రీ ఎ. బాబూలాల్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

తుని తాలూకాలో ధాన్యసేకరణ ఆపాలి

ప్రభుత్వానికి శ్రీ కృష్ణంరాజు బహదూర్ విజ్ఞప్తి

తుని, ఏప్రిల్ 13—"తుని తాలూకా తూర్పు గోదావరిజిల్లాలో వెనుకబడిన ప్రాంతం. వర్షాలలో వర్షాలుపరిగా జరగనందువల్ల పంటలు బాగా పండడంలేదు ఈ పరిస్థితిని గమనించి తూమిశిస్తులో ప్రభుత్వం రెమిషనులను మంజూరు చేసింది. గత మార్చిలో ఇక్కడ దాన్యాన్ని సేకరించి కేరళకు ఎగుమతి చేశారు. దీనిపై ఆందోళన జరిగింది. ఇంకా దాన్యసేకరణ జరపడానికి ప్రభుత్వం ఉత్తరువు లిచ్చినదని తెలుస్తున్నది. ఈ ఉత్తరువులను రద్దుచేయవలసిందని గౌరవనీయులైన ఆహారశాఖమంత్రికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. తుని తాలూకాలోని పనియోగదారులకు పనికి చేయడానికై, ప్రభుత్వం నిర్మయించిన దరకు దాన్యాన్ని సహకారసంఘాలకు అమ్మవలసిందని రైతులను కోరడం జరిగింది. ఇక్కడి ఆహార దాన్యాలనిలవలు ఇక్కడివారికే పరిపోవు కాబట్టి దాన్యసేకరణ ఆపుచేయాలని. ఇక్కడ ఆహారవిషయ పరిస్థితి ఏర్పడనీయవలదని విజ్ఞప్తి చేస్తున్నాను." ఈ లేఖను ఆనెల్లిసభ్యులు శ్రీ కృష్ణంరాజు బహదూర్ రాష్ట్ర ఆహార శాఖమంత్రికి ఇటీవల వ్రాశారు.

విజయనగరం రోటరీ క్లబ్

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, ఏప్రిల్ 13— ఇక్కడి మెనోక్ లాడ్జి భవనంలో ఇటీవల జరిగిన స్థానిక రోటరీక్లబ్ సమావేశంలో క్రింది వారు ఈ సంవత్సరానికి కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నికయ్యారు.

అధ్యక్షులు: శ్రీ యు. కృష్ణమోహన్, ఉపాధ్యక్షులు: శ్రీ గోడి మిర్యాల, సహాయ కార్యదర్శి: శ్రీ ఎం. ఎస్. కామేశ్వరరావు, ట్రెజర

GRAND CHANGE OF PROGRAMME

From Wednesday the 14th April 1965

THE GREAT EASTERN CIRCUS

The Pride of Asia

at Stadium Grounds (Phone 1171) Guntur

ది గ్రేట్ ఈస్టర్న్ సర్కస్

స్టేడియంగ్రౌండ్సు (ఫోను: 1171) గుంటూరు

ప్రోగ్రామ్‌లో అద్భుతమైన మార్పులు

14-4-65 బుధవారంనుండి

మీరు ఇదివరకు చూచిన ఫీట్లకంటె మిన్న అనిపించే ఫీట్లు.



క్రిక్కిరిసిన ప్రేక్షకులతో దిగ్విజయముగా ప్రదర్శింపబడుచున్నది.

- సుందరీమణి ఏటవాలుగా 80 అడుగుల ఎత్తువరకు తీగపై ఎట్టి ఆధారము లేకుండా చరచరా నడచి వెళ్ళుట.
- యువకుడు తన కాలి బొటన వ్రేళ్ళను రెండు చేతులతో పట్టుకొని కాళ్ళపై పరుండి, పొడుగాటి డ్రం గుండా ఒక వైపునుంచి మరియొక వైపుకు వచ్చుట.

ఇదివరలో మీరు కని, విని ఎరుగని అనేక అత్యద్భుత ఫీట్లు

కొద్దిరోజులు మాత్రమే ప్రదర్శించబడును. నేడే చూచి ఆనందించండి.

రోజుకు 2 ఆటలు, ప్రతి ఆదివారము 3 ఆటలు

డ్రస్ సర్కిల్ రూ. 3.00. ఒకటవ తరగతి 2.25. 2 వ తరగతి 1.25. గ్యాలరీ 65 పై — 8 సం. లోపు పిల్లలకు తగ్గింపురేట్లు.



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao

"ట్విన్ ఆపరేషన్ థియేటర్"

బందరులో నిర్మించ నున్నట్టు ఆరోగ్యశాఖ మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఏప్రిల్ 13— బందరులోగల ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రిలో ఎన్. జి. ఓ. లకు ప్రత్యేకంగా వార్డు భవనం నిర్మించడానికి రు. 88 వేలు ఖర్చు చేయనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న భవనానికి శంకుస్థాపన గావించారు.

రాష్ట్రంలో ఈ విధమైన కార్యక్రమం ప్రారంభించడం బందరులోనే ప్రారంభం కావడం తమకు అనందించకలిగించినదని, ఎన్. జి. ఓ. లు ఉపాధికోసం ఉద్యోగాలు చేస్తున్నట్టుగా కాక సమాజాభివృద్ధి నిర్వహణలో బాధ్యతలను వహించాలని ప్రభుత్వయంత్రాంగంలో పనిచేసే సిబ్బంది ప్రభుత్వానికి కీర్తిని అర్జించి పెట్టాలని "జాన్యం" అనే విషయాలకు తావివ్వరాదని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడేనాటికి ఒకే ఒక వైద్యకళాశాల వుండేదని ఇప్పుడు ఎనిమిది కళాశాలలు వున్నాయని, ఇంకా పెంచబోతున్నామని, కాకినాడ, వరంగల్ పట్టణాలలో వున్న ప్రయివేట్ వైద్యకళాశాలను అక్టోబర్ నుంచి ప్రభుత్వం స్వాధీనపరచుకుంటుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

అమలాపురంలో వలెనే బందరులోకూడ కూడా మత్స్య పరిశ్రమ అభివృద్ధికి కావలసిన సాధన సామగ్రిని నెలకొల్పడం జరుగుతుందని, మనరాష్ట్రంలో ఆరువందల మైళ్ళ సముద్రతీరం వున్నదని, దానిని ఉపయోగించుకోవాలని, బెంగాల్ రాష్ట్రం మన రాష్ట్రం నుంచి చేపలు ఎగుమతి చేసుకొంటున్నదని, బందరులో మత్స్య పరిశ్రమ అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనాగలదని ఆయన నుడివారు.

కలెక్టర్ శ్రీ అంబాడ్ అలీఖాన్ ప్రసంగిస్తూ తమవద్ద వున్న రు 88 వేలు ఎన్. జి. ఓ. ల వార్డు భవననిర్మాణానికి ముఖ్యమంత్రి అనుమతించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

సభకు అధ్యక్షత వహించిన ఆరోగ్య మంత్రి శ్రీ ఎన్. ఆర్. వై. శివరామప్రసాద్ ప్రసంగిస్తూ బందరు ఆసుపత్రి అభివృద్ధి త్వరలో జరుగగలదని "ట్విన్ ఆపరేషన్ థియేటర్" నిర్మించనున్నామని తెలిపారు.

జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. పి. శర్మ ప్రారంభంలో స్వాగతం చెబుతూ సరైన సదుపాయాలు లేకుండా పనులుజరిగితే ఇప్పుడు సదుపాయము రూపొందించి పనులు ప్రారంభించామని, విజయవాడ, బందరు ఆసుపత్రులు త్వరితగతిని అభివృద్ధికాగలవని చెప్పారు.

ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షులు శ్రీ టి. వి. రమణయ్య కృతజ్ఞత తెలిపారు.

గుంటూరు జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమం

తెనాలి, ఏప్రిల్ 13—గుంటూరుజిల్లా కాంగ్రెస్ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ రావిపాటి ఆంజనేయులు ఇలా తెలియజేస్తున్నారు "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ఈ క్రిందివిధంగా, గుంటూరు జిల్లాలో సంచారం చేయనున్నారు అయా ప్రాంతాలలో కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పరిగా వారి కార్యక్రమాలలో పాల్గొని, జ్ఞప్తులు మొదలైనవి అందజేసుకొన వలసినదిగా కోరుతున్నాను.

"శ్రీ బ్రహ్మానందరెడ్డి 17వ తేదీన గుంటూరులో ఉంటారు. 18వ తేదీన రేపల్లె, 19వ తేదీన తెనాలి తాలూకాలలో పర్యటిస్తారు."

ప్రొఫెసర్ వి. వి. ఎల్. రావుకు న్యూయార్క్ సంస్థచే "ఫెలో" బిరుదు

వరంగల్, ఏప్రిల్ 13— భారతదేశంలో ఇంజనీరింగ్ విద్యకు చేస్తున్న కృషికి రీజనల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేపా వెంకటలక్ష్మణరావుకు న్యూయార్క్‌లోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ సంస్థ డైరెక్టర్ల సంఘం వారు "ఫెలో" బిరుదు ఇచ్చారు.

ఈ "ఫెలో" బిరుదును పొందిన ఇంజనీర్ భారత దేశాన్నుంచి ప్రొఫెసర్ వి. వి. ఎల్. రావు ఒక్కరే.

ఈ "ఫెలో" గ్రేడ్ న్యూయార్క్‌లోని ఈ సంస్థలో అత్యున్నత మయినది.

ధరవరలు

విజయవాడ, ఏప్రిల్ 13—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలో గ్రా	275 0.
,, 10 గ్రా	2.3

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	280.0
పాతవి	300.0
రాజమండ్రిలో కొత్తవి	210.0
పాతవి	230.0
అమలాపురంలో కొత్తవి	210.0
పాతవి	270.00
పాలకొల్లులో కొత్తవి	220.0
పాతవి	280.00

హైదరాబాద్‌లో "దేశోద్ధారక" వర్ధంతి

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, శాసనసభ స్పీకర్‌ల ప్రసంగాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 13— స్వర్గీయ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు స్మారక చిహ్నం ఇక్కడ నెలకొల్పాలని నిన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణరాజు, శాసనసభ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సూచించారు.

నాగేశ్వరరావుపంతులు 27 వ వర్ధంత్యుత్సవ సందర్భంలో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆవరణలో జరిగిన సభలో శ్రీ సత్యనారాయణరాజు, శ్రీ సుబ్బారెడ్డి తదితరులు ఆయన సేవలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

నాగేశ్వరరావు పంతులు మగుణాలకు విలయమని శ్రీ సత్యనారాయణరాజు పేర్కొన్నారు. తెలుగు సాహిత్యానికి, సాంఘిక సేవకు ఆయన చిరిగిన కృషిసలిపారు. స్వాతంత్ర్య సాధనకు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రానికి ఆయన పునాది వేశారన్నారు.

ఆంధ్రపత్రిక వ్యవస్థాపకులతో తమకు పరిచయాలు, వివరి వారు హైకోర్టు తీర్పులు అనే రెగ్యులర్ కాలం యిస్తానని తాను తెలియ చేసినందుకు శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు అంగీకరించారని ఇది వారి సహాయతాగుణాన్ని చాటుతుందని ఆయన చెప్పారు.

నాగేశ్వరరావు పంతులు స్మారకచిహ్నం నెలకొల్పడానికి అన్నివర్గాల ప్రతినిధులతో సంఘంఏర్పడాలని శ్రీసుబ్బారెడ్డి సూచించారు. రెండు సంవత్సరాలలో ఈ స్మారకచిహ్నం నెలకొల్పడంలో తాను సహకరించగలనన్నారు.

పంతులుగారిస్వక్తిత్వం లోకోత్తరమయిన దన్నారు. ఆంధ్రపత్రిక, భారతిల ద్వారా ఆంధ్రుల అభివృద్ధికి ఆయన కృషి చేశారన్నారు ఆయన సేవా ఫలితాన్ని ఆంధ్రులు అనుభవిస్తున్నారని ఆయన చెప్పారు

శ్రీ లింగయ్య శాస్త్రి, శ్రీ దివాకర్ల వెంకటావధానులు కూడా ప్రసంగించారు.

శ్రీ కె. లక్ష్మణశాస్త్రి పద్యాలు చదివారు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ వి. రామానుజరావు వందన సమర్పణచేశారు.

గ్రంథాలయోద్యోగుల వజ్రోత్సవ తరంగత

రద్దు చేయవలెనని ఖమ్మం జిల్లా సభలో ప్రభుత్వానికి విజ్ఞప్తి

ఖమ్మం, ఏప్రిల్ 13 — ఆంధ్రప్రదేశ్ లోకల్ లైబ్రరీస్ అథారిటీలో ఉద్యోగుల సంఘానికి అనుబంధంగా ఖమ్మం జిల్లాలో శాఖను ఏర్పాటు చేయడానికి ఇటీవల ఇక్కడ లోకల్ లైబ్రరీస్ అథారిటీలో ఉద్యోగులు శ్రీ కొల్లిమర్ల నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశమయారు. జిల్లా గ్రంథాలయోద్యోగుల సంఘం అధ్యక్షులుగా శ్రీ కె. వాగేశ్వరరావు, కార్యదర్శిగా శ్రీ కె.ఎన్. కోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు ఎం. మల్లికార్జునరావు, కుమారి ఎం. కె. భువనేశ్వరి ఎ. బ్రహ్మానందం, బి. సోమేశ్వరరావు ఎన్నికయారు.

శ్రీ యుతులు పి. శ్రీనివాసస్వామి, సి. హెచ్. భాస్కరరావు మాట్లాడిన తరువాత గ్రంథాలయోద్యోగు లందరకు పర్సీను పెంచడవలు పెంచినే తయారు చేయవలెనని, గ్రంథాలయ విద్యార్హతలలో ప్రస్తుతం వున్న మూడవ గ్రేడ్‌ను రద్దు చేసి మొత్తం గ్రంథాలయ విద్యార్హతలను రెండు గ్రేడ్‌ల క్రిందనే విభజన చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

శ్రీ కె. ఎన్. కోటేశ్వరరావు అభివందనతో సమావేశం ముగిసింది.

ఖమ్మం జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణం

లోకారం, ఎర్రవాగు, మోదుకూరులకు ప్రభుత్వంచే ధనం మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 13— ఖమ్మం జిల్లా మధిర తాలూకా లోకారం గ్రామంలో లోకారం ప్రాజెక్టు ఏర్పాటుకు రు 3 94, 380 ను ప్రభుత్వం మంజూరు చేసింది.

ఖమ్మం జిల్లా కొత్తగూడెం తాలూకా కాకర్ల గ్రామం సమీపాన ఎర్రవాగు రిజర్వాయర్ నిర్మాణానికి ప్రభుత్వం 3 03 లక్షల రూపాయలు మంజూరు చేసింది.

ఖమ్మం జిల్లా, కొత్తగూడెం తాలూకా మోదుకూరు గ్రామం దగ్గర ఇంజర్ వాగుకు అనకట్ట నిర్మాణం చేసే మోదుకూరు ప్రాజెక్టుకు ప్రభుత్వం ఇప్పుడు రు. 4.18 400 ను మంజూరు చేసింది.

డాక్టర్ దేశముఖ్ మృతికి మహారాష్ట్ర ఎం. పి. ల సంతాపం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13— పార్లమెంటులో మహారాష్ట్ర సభ్యులు నిన్న ఇక్కడ సమావేశమయి వంతాబ్‌రావ్ దేశముఖ్ స్మృతికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

సంతాప సభకు శ్రీ ఎమ్. ఎస్ అణే అధ్యక్షత వహించారు. సభకుహాజరయిన ప్రముఖులలో కేంద్ర మంత్రి శ్రీ బాబూ జగజీవన్ రామ్ కూడా వున్నారు.

"హైదరాబాద్ సంగమం"

"వైశాఖి మేళా" సభలో రాష్ట్రగవర్నర్ వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 13— రాష్ట్ర గవర్నరు శ్రీ విశ్వనాథం నిన్న రాత్రి ఇక్కడ "వైశాఖి మేళా"కు ప్రారంభోత్సవం చేశారు. ఎగ్జిబిషన్ ఆవరణలో నిర్వహించిన ఈ మేళాలో ఇంటినగరాలలోని వేలాది ప్రజలు పాల్గొన్నారు. సింహళంలో భారత రాయబారి (డెజిగ్నేట్) శ్రీ ధీనసేన్ సదార్ ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు.

హైదరాబాదు ఉత్తర, దక్షిణ భారతాల సంగమానికి నిలయం. ఇక్కడ తెలుగుతో పాటు ఉర్దూ, హిందీభాషలు మాట్లాడుతారని రాష్ట్ర గవర్నర్ చెప్పారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ ఉత్సవాలలో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలలో ఈ మూడు భాషలు ఉపయోగిస్తారు. ఈ ఉత్సవంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారు పాల్గొనడం హర్షదాయకంగా వుందన్నారు. శ్రీ సదార్ ఈ ఉత్సవాలలో పాల్గొనడం సంతోషించవలసిన విషయంయన్నారు.

మూడు సంవత్సరాల అనంతరం హైదరాబాద్‌ను సందర్శిస్తున్నందున తనకు సంతోషంగా వుందని శ్రీ ధీనసేన్ సదార్ చెప్పారు.

నిర్వాహకులు కృషి ఫలితంగా సంతలు కోతలు సమర్థంగా వున్నాయని, ఈ వైశాఖి మేళా ప్రజలకు చాలా బాగుపడుతుందని ఆయన అన్నారు.

దేశ సౌభాగ్యానికి ప్రజలు కష్టించి పనిచేయడం, సమైక్య సాధన అవసరమని గుర్తించాలన్నారు. కష్టించి పనిచేసే ప్రజలు తగిన జీవించే దేశం సమగ్రాభివృద్ధి చెందగలదని ఆయన అన్నారు. ప్రతి స్త్రీ పురుషుడు తాము భారతీయులమని తలపోయాలని, తన జీవితాన్ని దేశానికి అంకితం చేయాలని సదార్ చెప్పారు.

అతిథులకు మిలాప్ మానేజింగ్ డైరెక్టర్ యుద్ధవీర్ స్వాగతం చెప్పారు

సాంస్కృతిక కార్యక్రమం ప్రదర్శన జరిగింది.

త్రిమాతకు సమీపానగల పీరమంగంలో కాలిబాటన వెళుతున్న శ్రీమతిగారు ఒక లారీపోగా ఒకడు మరణించినట్టు ముగ్గురు గాయపడినట్టు తెలుస్తున్నది.

క్రికెట్

223 పరుగులకు న్యూజిలాండ్ ఆలౌట్

కరాచీటెస్ట్‌లో పాకిస్తాన్ గెలిచే సూచన

కరాచీ, ఏప్రిల్ 13— న్యూజిలాండు, పాకిస్తాన్‌లమధ్య ఇక్కడ జరుగుతున్న మూడవ క్రికెట్‌టెస్టు పోటీలో న్యూజిలాండ్ జట్టు రెండవ ఇన్నింగ్స్ 223 పరుగులకు బౌటయినది.

ఈ పోటీలో పాకిస్తాన్ గెలవాలంటే 202 పరుగులు చేయవలసి వున్నది. ఈ పోటీ రేపటిలో ముగుస్తుంది.

స్కోర్: న్యూజిలాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 285, పాకిస్తాన్ ఎనిమిది వికెట్ల నష్టానికి 307 పరుగులుచేసి డిక్లేర్‌చేసింది, న్యూజిలాండ్ రెండవ ఇన్నింగ్స్ 232.

సినిమా హాలులలో జాతీయగీతం

హైదరాబాద్, ఏప్రిల్ 13—సాయంత్రం ఆరు ఆట చివరలో జాతీయ గీతం పాట వినిపించాలని అన్ని సినిమా హాలుల యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం వారి సర్దయాన్ని [illegible] రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

జాడ తెలియుటలేదు

దండమూడి నారాయణ ప్రసాద్, వయస్సు 13సం. ఉ. ఎడువు, ఎత్తు 4 అ. 2 అం. వంకీలు జుట్టు పెద్దవి ముప్పాళ్ళ నాగార్జున చారి వయస్సు 13 సం. వామన చాయ, మెడమీద కుడివైపున రెండు పుట్టుమచ్చలు గలవు 4 అ 2 అం. ఎత్తు. వైవారిద్దరూ 12.4.65 న మధ్యాహ్నం విజయవాడ, మాంటిసోరీ స్కూల్ నుండి తిరిగి ఇంటికి రాలేదు. ఆకుపచ్చ లాగు, తెల్లబొక్కా, తెల్ల టి-షర్ట్ వాడు బూటు (యూనిఫాం)లో వెళ్ళారు జాడ తెల్సినవారు వెంటనే ఈ క్రింది అడ్రసుకు తెలియజేయ ప్రార్థన.

జనశక్తి,
విజయవాడ-2.
దగ్గర ఫోను నెంబర్లు : 2582, 2100.